
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 22, డిసెంబర్ 2024 16 పేజీలు



## అయ్యప్ప స్వామి దేవాలయంలో పంబా ఆరట్టు మహోత్సవం

పట్టు వస్త్రాలు సమర్పించిన జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు

8లో...

# రీ షెడ్యూల్‌కు.. సొసైటీ బకాయిల లింకు




- రుణం ఇచ్చేందుకు నిరాకరిస్తున్న బ్యాంకర్లు
- తొలగని చిక్కుముళ్ళు..
- తీరని కర్షకుల కన్నీళ్లు
- జిల్లాలో ఆగని మాఫీ మంటలు
- రెన్యువల్ చేయకుండానే చేతులెత్తేసిన బ్యాంకులు
- చేజారుతున్న రుణమాఫీ నిధులు
- అన్నదాతల నుంచి ఆగని అసంతృప్తి, నిరసనలు
- మాఫీ నిధుల పై నిలదీస్తున్న కర్షకులు
- నీళ్లు నములుతున్న నిర్వాహకులు

**భువనగిరి, ప్రభాతవార్త:** తీసుకున్న రుణాలకు వడ్డీతో సహా బకాయిలు చెల్లిస్తేనే పంట రుణాలను రెన్యువల్ చేస్తామంటూ బ్యాంకర్లు మొండి కేస్తున్నారు . ఫలితంగా అనేకమంది రైతులు తమ పంట రుణాల ఖాతాలను రెన్యువల్ చేసుకోలేని పరిస్థితి జిల్లాలో నెలకొన్నది. నెలలు గడుస్తున్నా...రుణమాఫీ చిక్కుముళ్ళు విడక పోవడం.. సమస్యలు మరింత పాతాళానికి పాతుకపోతుండడంతో యాదాద్రి జిల్లాలో అన్నదాతల ఆక్రోశాలు వెలువెత్తుతూనే ఉన్నాయి .అన్నీ అర్హతలు ఉన్న అనేక మంది అన్నదాతలకు రుణమాఫీ నిధులు అందకుండా పోతున్నాయి.



2 లో..

## చందుపట్ల సొసైటీ రైతులకు దక్కని రీ షెడ్యూల్

యాదాద్రి జిల్లాలో 21 సహకార సంఘాల్లో కనీసం 60 శాతం మంది రైతులకు సైతం అర్హత ఉండి రుణమాఫీ జాబితాలో చోటు దక్కలేదన్న ఆరోపణలుఉన్నాయి. దేవుడు వరమిచ్చినా ..పూజారి కనుకరించడం లేదన్న చందనంగా యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం చందుపట్ల సహకార సంఘం లో పంట రుణాలు పొందిన రైతుల పరిస్థితి తయారైయింది.. రుణమాఫీ కోసం ఎన్నో ఆశలతో ఎదురుచూసిన అన్నదాతలకు బ్యాంకుల తప్పిదాలతో చివరకు నిరాశ మిగిలింది .ప్రభుత్వం నిర్ణయంతో తమ కష్టాలు తీరుతాయని ఎదురు చూసిన ఆశలు అడియాసలే అయ్యాయి .
ఒక వైపు రుణమాఫీ జాబితాలో తమ

# ఘోర.. రోడ్డు ప్రమాదం



## ముగ్గురు మృతి

- దర్గా వద్దకు వెళ్లి తిరిగి దేవరకొండ పట్టణం వైపు వెళ్తుండగా ఘటన
- మృతులు ఒకే కుటుంబానికి చెందిన వారుగా గుర్తింపు
- మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు
- కన్నీరు మున్నీరు అవుతున్న కుటుంబ సభ్యులు

**దేవరకొండ, ప్రభాతవార్త, డిసెంబర్ 21:**
పట్టణంలోని కొండ మల్లేపల్లి వెళ్లే జాతీయ రహదారిలో ఉన్న దర్గా దగ్గర బైకును వెనుక నుండి డీసీఎం ఢీకొట్టడంతో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మండలంలోని తాటికోల్ గ్రామానికి చెందిన మహమ్మద్ హాజీ మియా(55), నబీనా(23), అబ్దుల్ ఖాదర్(18)



# భారమైన.. భోజన పథకం



## ధరలు పెరగడంతో తప్పని తిప్పలు

- ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి
- బిల్లులు పెంచాలంటున్న ఏజెన్సీలు
- అసంపూర్తిగా వంట గదుల నిర్మాణం

**ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)**
ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీలకు భారంగా తయారయింది. ఒకవైపు నిత్యవసర వస్తువుల ధరలు, మరోవైపు కూరగాయల ధరలు పెరగడంతో ఏజెన్సీల మహిళలు తీవ్రంగా నష్టపోతున్నారు. గుడ్డు ధరలు కూడా పెరగడంతో ఏమి పాలు పోనీ స్థితిలో ఉండిపోయారు. ప్రభుత్వము చెల్లించే బిల్లులు సరిపోక అప్పుల పాలవుతున్నారు. నెలవారీగా బిల్లులు రాక అప్పులు తేక తప్పడం లేదు. బిల్లులు పెంచాలని, గౌరవవేతనం ఇవ్వాలని ఏజెన్సీ లు ఆందోళనలు చేపట్టినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. మూడు నాలుగు



2 లో..

# రీ షెడ్యూల్‌కు సొసైటీ బకాయిల లింకు

(మొదటి పేజీ తరువాయి..)

పేరు ఎందుకు లేదో తెలియక పలువురు రైతులు,మరో వైపు జాబితాల్లో పేర్లు ఉండి పంట రుణాలను ఎందుకు రెన్యూవల్ చేయడంలేదని పలువురు కర్షకులు నిలదీస్తే సరి అయిన సమాధానం చెప్పలేక నీళ్లు నమ్ములుతున్నారు. ప్రధానంగా జిల్లా కేంద్రానికి కుతావేటుదూరంలో ఉన్న చందుపట్ల సహకార సంఘంలో పాస్ పుస్తకాలు తాకట్టు పెట్టి అనేకమంది రైతులు పంట రుణాలు పొంది ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ జాబితాలో చోటు దక్కిన ఏ ఒక్క రైతు దరికి తిరిగి పంట రుణాలు అందిన దాఖలాలు లేకపోవడం గమనార్హం. ఇప్పటికీ మూడు విడతలుగా చందుపట్ల సొసైటీ కి కోట్లాది రూపాయల రుణమాఫీ నిధులను విడుదల చేసిన ఏ ఒక్క రైతుకు తిరిగి పంట రుణాలు అందిన ఆనవాలు లేవు .ఈ సహకార సంఘం పరపతి కేంద్రంలో సుమారుగా 2988 మంది రైతుల గాను సుమారుగా 42 కోట్ల పంట రుణాలను డిసెంబరు 9 ,2023 నాటికి పంపిణీ చేశారు. నిర్దేశించిన గడువులోపు రైతు వారివివరాలను ప్రభుత్వానికి స్థానిక సీఈఓ నివేదికలు పంపించారు. ప్రభుత్వం మాఫీ చేసిన రుణమాఫీ జాబితాలో చోటు దక్కుతుందని కలలుగన్న రైతుల ఆశలన్నీ ఆడి ఆశలుగానే మిగిలిపోయే తప్ప ఏ ఒక్క రైతుకు నేటి వరకు తిరిగి పంట రుణాలు ఇచ్చిన దాఖలు లేవు. పంట రుణాలు పొందిన రైతులు నిత్యం చందుపట్ల సహకార సంఘం చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్న కనికరం చూపే నాథుడే కరువయ్యారని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .ఇదిలా ఉండగా వాస్తవంగా చందుపట్ల సహకార సంఘం నుంచి 2988 మంది రైతులకు సుమారుగా 42 కోట్లు మాఫీ జరగాల్సింది ఉండగా ప్రస్తుతం మాత్రం మొదటి విడత మాఫీ చేసిన జాబితాలో కేవలం 704 మంది రైతులకుగాను రూ.3.72కోట్లు, రెండవ విడతలో 168 రైతులకుగాను రూ.1.97 కోట్లు,మూడో విడతలో కేవలం 77 మంది రైతులకుగాను రూ.1.37 కోట్ల చొప్పున మొత్తం 949 మంది రైతులకు సుమారుగా రూ.7.04 నిధులు మాత్రమే రుణమాఫీ జాబితాలో చోటు దక్కింది. మరో 2040 మంది రైతులకు గాను సుమారుగా 35 కోట్ల పైచిలుకు రుణమాఫీ నిధులు రైతుల ఖాతాలో జమ కావాల్సి ఉండగా ఇటీవల నాలుగో విడత మరో 203 మంది రైతులకు గాను సుమారుగా ఒక కోటి 86 లక్షల నిధులు రుణమాఫీ స్కీం కింద మంజూరు అయినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయే తప్ప ఏ ఒక్క రైతు ఖాతాలో నయా పైసా జమకు నోచుకున్న పాపాన పోలేదు. మాఫీ జాబితాలో చోటు దక్కని అనేకమంది రైతులు నిత్యం చందుపట్ల సహకార సంఘం చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతూనే ఉన్నా సరైన సమాధానం చెప్పలేక బ్యాంకు నిర్వాహకులు సైతం చేతులెత్తేస్తున్నారు .ఇదేమిటనే కొంతమంది రైతులు నిలదీస్తే ప్రభుత్వం నుంచి 42 కోట్లు మాఫీ కావలసి ఉండగా కేవలం ఏడు కోట్ల 3 లక్షల 27 వేల నిధులు మాత్రమే విడుదలయ్యాయని, అట్టి నిధులు ఏ రైతుకు ఎంత మాఫీ జరిగిందో, రైతు వారిగా రైతులు అప్పుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని స్థానిక సీఈవో రాములు స్పష్టం చేస్తున్నారు .వాస్తవంగా మాఫీ అయిన రైతులకు నేటి వరకు ఏ ఒక్క రైతుకు తిరిగి పంట రుణాలు ఎందుకు ఇవ్వడం లేదని కొంతమంది రైతులు నిలదీస్తే సరైన సమాధానం చెప్పలేక చేతులెత్తేస్తున్నారు. విసిగి వేసారిన అన్నదాతలు ఏకంగా సహకార సంఘాన్నే ముట్టడ్నిచి దిగ్బంధం చేయడంతో పాటు బ్యాంక్ సిబ్బందిని నిర్బంధం చేసి తమ ఆవేదనను రాష్ట్రస్థాయిలోని ప్రభుత్వ అధికారులను కదిలించేలా నిరసన కార్యక్రమాలు ఉధృతం చేసిన ప్రతిపక్షాలు రోడ్డెక్కి గొంతు చించిన అన్నదాతల అరిగోసలు మాత్రం తీయడం లేదు. వాస్తవంగా 150 కోట్ల టర్నవర్ తో ఉమ్మడి జిల్లాలోనే ఏ గ్రేడ్ లో కొనసాగుతున్న ఏకైక సొసైటీ ఉందంటే అది చందుపట్ల సహకార సంఘంమే. వాస్తవంగా ఉమ్మడి జిల్లా పరిధిలోని 107 సహకార సంఘాలు జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల నుంచి నాబార్డ్స్ మార్గదర్శకాల మేరకు రుణాలు పొంది తిరిగి రైతులకు పంట రుణాలను ఇస్తుంటే అదే భువనగిరి మండలం చందుపట్ల సహకార సంఘం మాత్రం గత 50 ఏళ్లుగా భువనగిరి పట్టణ కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి రుణం పొందుతూ రైతులకు పంట రుణాలను పంపిణీ చేస్తుంది. ఇటీవల ఎస్ బిహెచ్ నుంచి ఎస్ బిఐ గా మారడంతో తమ సహకార సంఘానికి అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్న మాట వాస్తవేనని స్థానిక సీఈవో పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా వచ్చిన ఏడు కోట్ల మాఫీ రుణాలను రైతుల అప్పుల ఖాతాలో జమ చేసిన తిరిగి ఎందుకు పంట రుణాలు ఇవ్వడం లేదని స్థానిక సీఈవో ప్రశ్నించగా ఎ ఎస్ బిహెచ్ నుంచి ఎస్ బి ఐ గా మారడంతో బ్యాంకు నుంచి సాంకేతిక సమస్యలు ఉత్పన్నమైనందునే తిరిగి పంట రుణాలు ఇవ్వడానికి బ్యాంకు నిర్వాహకులు ఆసక్తి చూపడం లేదని ,ఇదే విషయాన్ని పలుమార్లు జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయిన ఫలితం లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవంగా ప్రభుత్వం పెట్టిన కొర్రీలతో అర్హత ఉన్న సగానిపైగా రైతులకు రుణమాఫీ కాకపోవడమే ఇందుకు నిలువెత్తునిదర్శనం. కాగా పంట రుణాలను మాఫీ చేయడానికి పచ్చ జెండా ఊపడంతో పాటు అందుకు అవసరమైన కోట్లాది రూపాయల నిధులను చందుపట్ల సహకార సంఘానికి విడుదల చేసిన ఏ ఒక్క రైతుకు ప్రయోజనం లేకుండా పోవడంతో తమ అరిగోసలు ఎవరికి చెప్పుకోవాలో ఎటు పాలు పోలేనిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాష్ట్రస్థాయి నాయకులు చందుపట్ల సహకార బ్యాంకులో చోటుచేసుకున్న నిర్లక్ష్య ధోరణి వైఖరిని ఎండగడుతూ పెద్ద ఎత్తున తరలివచ్చిన రైతుల సమక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేసిన సంబంధిత అధికారుల్లో ఏమాత్రం చలనం కలగకపోవడం గమనార్హం. ఇప్పటివరకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రుణమాఫీ కానీ రైతులు ఉన్నా సహకార సంఘం ఏదైనా ఉందంటే అది యాదాద్రి భువనగిరి జిల్లా లోని చందుపట్ల సహకార సంఘంమే. సోమవారయ్యకంగా బిజెపి జిల్లా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో వ్యవసాయ రైతంగం బ్యాంకును ముట్టడిపోవడంతో 20 రోజుల్లోపు సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటామని అందులో ఎటువంటి జాబ్ ఏం జరిగినా నేనే ముందుండి జిల్లా కలెక్టరేట్ ముందు ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని స్థానిక సహకార సంఘం చైర్మన్ నచ్చజెప్పడంతో అన్నదాతలు శాంతించారు . ఇదిలా ఉండగా జిల్లా పరిధిలోని మరికొన్ని సహకార సంఘాల్లో సైతం రుణమాఫీ జాబితాలో చోటుదక్కని అనేకమంది బ్యాంక్ ల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు . ఇప్పటివరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో మూడు విడుదలగా సుమారుగా 67,049 మంది రైతులకు గాను 538.89 కోట్ల రూపాయలు రుణమాఫీ కింద రైతుల ఖాతాలో జమ అయినట్లు అధికారులకు గణాంకాలు వెల్లడిస్తున్నాయి అదే జిల్లా సహకార కేంద్ర బ్యాంకు పరిధిలో సుమారుగా 16079 రైతులకు సుమారుగా 10,358లక్షల రూపాయలు రుణమాఫీలో మాఫీ కావలసి ఉండగా ప్రస్తుతం 6,167 మంది రైతులకు గాను 10578 లక్షల రూపాయలు రైతుల ఖాతాలో రుణమాఫీ నిధులు జమ అయినట్లు సమాచారం. కాగా సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి నవంబర్ 30న పాలమూరు వేదికగా నాలుగో విడత రుణమాఫీ నిధులకు పచ్చ జెండా ఊపుతూ రాష్ట్రస్థాయిలో 3,13,897 మంది రైతులకు గాను సుమారుగా 27 47 కోట్ల నిధులను విడుదల చేస్తున్నట్లు ప్రకటించిన జాబితాలో యాదాద్రి భువనగిరి జిల్లాలో 11690 మంది రైతులకు గాను 111.65 కోట్ల నిధులు నాలుగో విడత రుణమాఫీ జాబితాలో మంజూరైనట్లు గణాంకాలు వెల్లడిస్తున్న నేటికీ ఏ ఒక్క రైతు ఖాతాల్లో నాలుగో విడత నిధులు జమకు నోచుకోకపోవడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

### 2లక్షల పైన ఉన్న రుణాలకు మార్గదర్శకాలెప్పుడో?

ప్రస్తుతం రూ.2 లక్షల్లోపు రుణం ఉన్న రైతులకే రుణమాఫీ వర్తింపజేశామని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆపై ఒక్క రూపాయి అదనంగా రుణం తీసుకుని ఉన్నా మాఫీ వర్తింపజేయలేదు. రూ.2 లక్షల కంటే ఎక్కువగా ఉన్న రుణం సొమ్మునురైతులు చెల్లించాకే ప్రభుత్వం నుంచి సొమ్ము జ మఅవుతుందని అంటున్నారు. అయితే ఇందుకు వ్యవసాయాధికారులు ఎలాంటి గ్యారంటీ ఇవ్వడంలేదు. కొన్నిచోట్ల రైతులు ఇప్పటికే అదనపు మొత్తం చెల్లించి అధికారులను సంప్రదించారు. కానీఇప్పటివరకు దీనికి సంబంధించిన మార్గదర్శకాలురాలేదని చెబుతున్న అధికారులు, కనీసం అవిఎప్పుడు వస్తాయో కూడా చెప్పలేని పరిస్థితిలో ఉండటంతో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు

# భారమైన భోజన పథకం

(మొదటి పేజీ తరువాయి..)

నెలల పాటు బిల్లులు నిలిచిపోవడంతో ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. భోజన పథకాన్ని నిర్వహించలేక ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారిస్తున్నారు. ప్రధానంగా పెరిగిన గుడ్ల ధరలు ఏజెన్సీలకు ఇబ్బందిగా మారింది. వారంలో మూడుసార్లు గుడ్డు పెట్టాలంటే భారమైంది. వాస్తవంగా ప్రభుత్వము ఒక్క గుడ్డుకు ఐదు రూపాయలు చెల్లిస్తుంది. మార్కెట్లో గుడ్డు ధర ఏడు రూపాయలకు చేరింది. దీంతో వారంలో మూడుసార్లు గుడ్లు ఎలా అందించాలని ఏజెన్సీలు ప్రశ్నిస్తున్నాయి. లాభం అటు నుంచి చేసిన కష్టానికి ఫలితం దక్కితే చాలు అంటున్నారు. ఒక్క గుడ్డుకు అదనంగా రెండు రూపాయలు చెల్లించాల్సి వస్తుందని ఏజెన్సీల సభ్యులు వాపోతున్నారు. ఒక్క నెలలో 12 సార్లు గుడ్లు పెట్టాలంటే ఎంత భారం అవుతుందో అర్థం చేసుకోవాలని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భోజన పథక కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు తదితర సంఘాల ఆధ్వర్యంలో ఎన్నోసార్లు ఆందోళన చేపట్టారు. పాలకులు మాత్రం స్పందించలేదు. గౌరవ వేతనం కూడా సక్రమంగా ఇవ్వని పరిస్థితి నెలకొంది. సూర్యాపేట జిల్లాలో ప్రాథమిక పాఠశాల లు 700, ప్రాథమిక ఉన్నత 81, ఉన్నత పాఠశాల లు 217 ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 1,126 ప్రాథమిక, 128 ప్రాథమికోన్నత, 229 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 488 ప్రాథమిక, 70 ప్రాథమికోన్నత, 171 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఆయా పాఠశాలల్లో పెద్దసంఖ్యలో విద్యార్థులు చదువుకుంటున్నారు. నాణ్యమైన భోజనం అందించాలని అధికారులు సూచించడం ప్రభుత్వం చెల్లించే బిల్లులు సరిపోకపోవడం నెలవారీగా



ఇవ్వకపోవడంతో తమ ఇబ్బందులు వర్ణనాతీతంగా ఉన్నాయని ఏజెన్సీల సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వము వసతి గృహాల, గురుకుల పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు 40 శాతం మేరకు పెంచారు. మధ్యాహ్న భోజన పథకానికి మాత్రం పెంచకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. తప్పని పరిస్థితుల్లో కొన్ని పాఠశాలల్లో వారంలో ఒకటి రెండు రోజులు మాత్రమే గుడ్లు విద్యార్థులకు అందిస్తున్నారు. కొన్ని పాఠశాలల్లో గుడ్లకు బదులు ప్రత్యామ్నాయంగా జావా, కూరగాయలు అందిస్తున్నారు. లాభం రానప్పుడు ఎంతకని అప్పులు తెచ్చి పథకాన్ని నిర్వహించాలని అంటున్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వము ఎన్నో చర్యలు తీసుకుంటుంది. సౌకర్యాల కల్పనకు నిధులు మంజూరు చేస్తూ విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చూస్తుంది. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో భాగంగా నిధులు మంజూరు చేస్తూ పాఠశాలల అభివృద్ధికి తోడ్పడుతుంది. విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు యూనిఫాం అందిస్తుంది. మధ్యాహ్న భోజన పథక కార్మికుల గౌరవ వేతనాలు సక్రమంగా ఇవ్వకపోవడం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా బిల్లులు పెంచకపోవడం పట్ల ఏజెన్సీల సభ్యులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వము ఈ విషయంలో పునరాలోచన చేయాలని బిల్లులు పెంచి ఇబ్బందులు తీర్చాలని భోజన పథక ఏజెన్సీల సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి పెట్టక తప్పదు అంటున్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి..)

దర్గాలో జరిగిన ఉర్సు ఉత్సవాలకు వెళ్లి శనివారం ఉదయం తిరిగి దేవరకొండ పట్టణ వైపు వెళ్లడానికి బైక్ పై కూర్చున్న సమయంలో దర్గా వద్ద ఉన్న విశ్రాంతి గది వద్ద కొండ మల్లేపల్లి వైపు నుండి వస్తున్న డీసీఎం డ్రైవర్ ఆ జాగ్రత్తతో అతివేగంగా వెనుక నుండి ఢీ కొట్టడంతో దీంతో కింద పడి తీవ్ర గాయాలై స్పాట్ డెడ్ అయ్యారు. అక్కడ ఉన్నవారు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో హుటా హుటిన అక్కడికి చేరుకొని డీసీఎం డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నారు. మృతులు ఒకే కుటుంబానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ పట్టణంలో ఉన్న స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విగత జీవులై పడి ఉన్న వారిని చూసి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రభుత్వం మృతుల కుటుంబాలకు రూ. 20 లక్షల ఎక్స్ గ్రేషియా అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వారి మరణం బాధాకరమని ఆత్మకు శాంతి చేకూరాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు రవీంద్ర కుమార్ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# సెయింట్ జోసెఫ్ హైస్కూల్లో క్రిస్మస్ వేడుకలు

ఏసు జననం ప్రపంచానికి ఒక మార్గదర్శకం...
ఎస్ఐ సంపత్ గౌడ్



**నాగార్జునసాగర్ ప్రభాతవార్త డిసెంబర్ 21** మునిసిపాలిటీ పరిధిలోని స్థానిక సెయింట్ జోసెఫ్ పాఠశాలలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా స్థానిక ఎస్సై సంపత్ గౌడ్ విచ్చేశారు ఆ తరువాత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ లలిత కరస్పాండెంట్ సిస్టర్ మతినా కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు సిస్టర్ లలిత మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా, శాంతి సర్వభౌమత్వానికికి ప్రతీకగా జరుపుకునేదే క్రిస్మస్ అని విద్యార్థులందరు కలిసి ఉండాలని అన్నారు. యేసు జననం ప్రపంచానికి ఒక మార్గదర్శనమన్నారు. ఆయన అడుగుజాడల్లో నడిచి శాంతికి చిహ్నంగా విద్యార్థులు నిలవాలని ఆయన కోరారు. ఆ తర్వాత ఎస్సై మాట్లాడుతూ సంపత్ గౌడ్ మాట్లాడుతూ జీవితం యొక్క పరిపూర్ణత యేసు నందు గుప్తమై ఉందని అన్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన పశువుల పాక చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. విద్యార్థుల నృత్యాలు, సరదా ఆటల పోటీలు నాటికలు కన్నుల పండుగగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సిస్టర్ క్లారా, ఉపాధ్యాయులు శివకుమార్, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు భగవద్గీతలను బహూకరించిన బుసిరెడ్డి ఫౌండేషన్

*హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 21:*

గీతా జయంతి సందర్భంగా సమ్మాన్ కార్యక్రమం లో భాగంగా హాలియా లోని అన్ని పాఠశాలలో చదువుతున్న 8,9,10 తరగతి విద్యార్థులకు ఇస్కాన్ సొసైటీ ఆధ్వర్యంలో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండు రంగారెడ్డి విద్యార్థులకు భగవద్గీతలను బహుకరించారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి హాజరైన వారందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటువంటి మంచి కార్యక్రమాలకు తమ వంతుగా ఎల్లవేళలా అందిస్తామని మున్ముందు కూడా ఇలాంటి కార్యక్రమాలు జరిగితే సహాయం చేయడానికి ముందు ఉంటామని ఈ సందర్భంగా తెలియ జేశారు. కార్యక్రమంలో అనుముల మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి, ఇస్కాన్ సంస్థ ప్రచారకులు రామలక్ష్మణ దాస్, హలధార దాస్, కత్తి కోటి రెడ్డి, రవీందర్, శాగం కృష్ణా రెడ్డి, వెంకట్రామి రెడ్డి, శైలజ, సైది రెడ్డి, రవి, చామకూరి లింగా రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, జయ మాతాజీ, భాస్కర్ రెడ్డి, సతీష్, మండలం లోని ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భగవద్గీతను ప్రతి ఒక్కరు చదవాలి

*హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 21:*

భగవద్గీతను ప్రతి ఒక్కరూ చదవాలని ఇస్కాన్ సంస్థ ప్రతినిధులు శ్రీ హల్ దర్ నీతాయి ప్రభు, రామ్ లక్ష్మణ దాసు తెలిపారు. హాలియాలోని అన్ని పాఠశాలలోని 108 మంది మెరిట్ విద్యార్థులకు శనివారం భగవద్గీతను ఉచితంగా బహుకరించారు. ఈ సందర్భంగా భగవద్గీత యొక్క జ్ఞానాన్ని అర్థం చేసుకొని నిజజీవితంలో పాటించాలని తెలియజేశారు. నేటి బాలలు రేపటి పౌరులుగా తయారవ్వాలని ప్రతి ఒక్క విద్యార్థి భగవద్గీతను చదవాలని సూచించారు. ఇది మతపరమైన గ్రంథం కాదని సమాజం యొక్క మంచి, చెడులను గుర్తించి జీవితం యొక్క పరమార్థం గురించి వివరించే అతి పవిత్రమైన పుస్తకం అన్నారు. అనంతరం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి కార్యక్రమానికి హాజరైన వారందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి గుండా కృష్ణ మూర్తి, కత్తి కోటిరెడ్డి, రవీందర్, శాగం కృష్ణారెడ్డి, వెంకట్రాంరెడ్డి, శైలజ, సైదిరెడ్డి, రవి, చామకూరి లింగారెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, మాతాజీ, భాస్కర్ రెడ్డి, సతీష్ , ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# వి ఎస్ ఆర్ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

*హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 21:*



హాలియా మున్సిపాలిటీ లోని వి ఎస్ ఆర్ హైస్కూల్లో ఫుడ్ ఫెస్టివల్, సెమీ క్రిస్మస్ ను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు వారి తల్లిదండ్రులు సుమారు 50 వివిధ రకాల వంటకాలను తయారుచేసి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు వారి తల్లిదండ్రులు 30 నిమిషాలలో వంటకాలను కొని తినేసి విద్యార్థులను ఆనందింపజేశారు. అనంతరం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శివర్ల వెంకటయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# న్యూకిడ్స్ పాఠశాలలో నేషనల్ మ్యాథమెటిక్స్ డే

*హాలియా, ప్రభాత వార్త, డిసెంబర్ 21:*



హాలియా న్యూ కిడ్స్ పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మనాది రవీందర్ రామానుజన్ చిత్ర పటానికి పూలమాలేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ గొప్ప గణిత మేధావి అని, గణిత శాస్త్రానికి రామానుజన్ చేసిన సేవలను కొనియాడారు. గణితం మన అందరి నిత్యజీవితంతో మమేకమైందని అన్నారు. శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా పాఠశాల విద్యార్థులు నిర్వహించిన గణిత ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనాది శ్రీలత , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

*హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 21:*



ఆస్ట్రేలియాలో (ఏ సి పి) తెలంగాణ అసోసియేషన్ వారు నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా దివంగత మాజీ శాసనసభ్యులు నోముల నరసింహయ్య నాలుగో వర్ధంతి సందర్భంగా వారికి పలువురు ప్రముఖులు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నోముల భగవత్ మాట్లాడుతూ తన తండ్రి ఆశయ సాధన కోసం కృషి చేస్తానని ఎవరికి సమస్య వచ్చిన ఎల్లప్పుడూ అందరికీ అందుబాటులో ఉంటానని తెలియజేశారు. అంతకుముందు బాగా తిను తెలంగాణ అసోసియేషన్ వారు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## నేరాలు-దారుణాలు

# ఎక్సైజ్ దాడులు, ముగ్గురిపై కేసు నమోదు

- 1 టాటా గూడ్స్ వాహనం, బైక్‌లు సీజ్
- 2026 కేజీల బెల్లం, 100 కేజీల పటిక స్వాధీనం



**హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 21 ప్రభాతవార్త** హుజూర్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని శీత్లతండా వద్ద నేరేడుచర్ల మండలంకు చెందిన కంకిపాటి శివగోవింద్, నల్లగొండ జిల్లాకు చెందిన జాకీర్ పాషా, ఎల్‌బి నగర్‌కు చెందిన ఒగ్గు బాలకృష్ణలు ముగ్గురు ఒక టాటా ఇంట్రా గూడ్స్ వాహనం, హోండా యాక్టివా ద్విచక్ర వాహనంల ద్వారా 2026 కేజీల బెల్లం, 100 కేజీల పటిక తరలిస్తుండగా వలవేసి పట్టుకున్నట్లు ఎక్సైజ్ సిఐ జి.నాగార్జునరెడ్డి శనివారం తెలిపారు. రెండు వాహనాలను, బెల్లం పటికను సీజ్ చేయడం జరిగిందని, ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దాడుల్లో ఎస్ఐ వెన్నెల, సిబ్బంది నాగయ్య, నాగరాజు, రవికుమార్, గోపిరెడ్డి, బాలు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ అధికారుల దాడులు

...80లీటర్ల బెల్లం పానకం ధ్వంసం



**చింతపల్లి,డిసెంబర్21,ప్రభాతవార్త:** చింతపల్లి మండలంలోని బోటిమీది తండా,పాలెం తండా,ఎర్రముట్టి తండాలలో నాటు సారా తయారీ స్థావరాలపై శనివారం నాంపల్లి సర్కిల్ ఎక్సైజ్ సిఐ సైదులు దాడులు నిర్వహించి 80లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి హానికి కలిగించే నాటు సారా తయారు చేసినా ,అమ్మకాలు చేసినా వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.వారి వెంట నాంపల్లి ఎక్సైజ్ సిబ్బంది నాగరాజు, అశోక్ కుమార్, నాగేశ్వర్‌రావు, జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారి,సిబ్బంది పాల్గొన్నారు.

# కోలాటం బృందానికి ఆర్థిక సహాయం

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త** పట్టణానికి చెందిన హాలియా దాసరి కోలాట బృందానికి నార్కట్‌పల్లి మండల మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ మరియు నాయకులు 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.వారికి కోలాట బృందం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థిక సహాయం అందించిన వారిలో జెనిగె కనకయ్య, దూదిమెట్ల వెంకటేశ్వర్లు, మేడబోయిన రాంబాబు, ఇట్టబోయిన మహేష్, తెలుసూరి నరసింహ, జక్కల వెంకన్న, కమ్మాలపల్లి లింగస్వామి, మేడబోయిన బాలు, మాదాసు విజయ్, చిలుక శ్రీనివాస్, పండు , చల్ల సతీష్, గెల్లి మల్లేశం, ముద్రబోయిన శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

The General public is hereby informed that our client Shriram Finance Limited Pochampally Branch, Yadadri Bhuvanagiri Dist. is dealing with financing business in the course of business **Smt. Nandigama Ramadevi, W/o. Nandigama Ramesh Chary**, approached our client for finance and accepted to deposit her title deeds in respct of her property i.e., All that the Dismantle house bearing No.2-63/1, admeasuring 208 Sq.yards or 173.8 Sq. mtrs, Situated at Mukthapur Village, Bhoodan Pochampally Mandal, Yadadri Bhuvanagiri District, under Bhoodan Pochampally Municipality and Bounded as follows:-
NORTH: House of Ravva Balaiah , SOUTH: Agricultural Land of Golanukonda Balaiah, EAST: 15' Wide Road, WEST: House of Ontiedhu Ramulu,
towards security for the loan availed by her. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will proceed with the transaction.

**S.SRINIVAS RAO,**
**A.SUPRIYA,** Advocates,
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hyderabad - 500 039
**Cell : 9948104019**

# విద్యార్థులు నేరాల జోలికి వెళ్ళవద్దు

*మునగాల డిసెంబరు 21 ప్రభాతవార్త*

విద్యార్థులు నేరాల జోలికి వెళ్లవద్దని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ. పి.శ్రీవాణి అన్నారు. శనివారం మునగాల మండల పరిధిలోని ఆకు పాముల గ్రామంలో గల మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల కళాశాలలో కోదాడ మండల లీగల్ సెల్ చైర్మన్,సీనియర్ సివిల్ జడ్జి సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన పెంచుకుంటే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని అన్నారు. కళాశాలలో యువత ఏమాత్రం తప్పటడుగు వేసిన భవిష్యత్తులో జీవితం అంధకారంగా మారే అవకాశం ఉందన్నారు.అందరికీ న్యాయం రాజ్యాంగం కల్పించిన హక్కు అని చట్టాలు, ఉచిత న్యాయ సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలు,బాల్య వివాహాలు,పిల్లల్ని పనిలో పెటుట్కోవడం, మూఢనమ్మకాలు,వరకట్నం వేధింపులు వాటికి దూరంగా ఉండాలన్నారు.ఈ సందర్భంగావిద్యార్థులకు వివిధచట్టాలపై అవగాహన



కల్పించారు. అనంతరం పాఠశాల ఆవరణలో భోజన శాల,హాస్టల్ గదులు పరిశీలించి ప్రిన్సిపాల్ కు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ,కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ ఆర్ కే మూర్తి,సూర్యపేటఅధ్యక్షులుసుదర్శన్ రెడ్డి, కోదాడ ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు,సెక్రటరీ చింతకుంట్ల రామిరెడ్డి, ప్రిన్సిపాల్ శోభారాణి,వైస్ ప్రిన్సిపల్ గోపాలకృష్ణ, మల్లయ్య, న్యాయవాదులు ఉయ్యాల నరసయ్య,మంద వెంకటేశ్వర్లు,రాజు,హేమలత, తాటి మురళి, చలం,సత్యనారాయణ, వెంకటరత్నం, ప్రవీణ్ కుమార్, వాణి తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ ఫెయిర్ లో విద్యార్థుల ప్రతిభ

*చిలుకూరు డిసెంబర్ 21 ప్రభాతవార్త*



కోదాడలో శనివారం నిర్వహించిన జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక సైన్సు ప్రదర్శనలు చిలుకూరు జిల్లా ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభశాటారు శ్రీరామ్ ఆదిత్యలు సైన్సు ఎగ్జిట్ జనరేటింగ్ ఎలక్ట్రిసిటీ కి సంబంధించిన వాటిలో రాణించి జిల్లా ద్వితీయ స్థాయి బహుమతులు సాధించారు ఈ సందర్భంగా విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి అభినందించారు ఈ కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు మీట్స్ లో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు డిసెంబర్ 21 ప్రభాతవార్త మండల పరిధిలోని స్థానిక మినిట్స్ ఫార్మసీ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ మధిర ప్రతి రెడ్డి వైస్ చైర్మన్ మధిర గౌతంరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ద్వితీయ సంవత్సర విద్యార్థులు మొదటి సంవత్సర విద్యార్థులకు తగు సూచనలు సలహాలు ఇవ్వాలని సూచించారు ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో మిట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నర్సిరెడ్డి రాము వివిధ శాఖల అధిపతులు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు

*కోదాడ, డిసెంబర్ 21, ప్రభాతవార్త:*

స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. డిసెంబర్ 22 ఆదివారం కావటం వలన శనివారం నాడు పాఠశాల యందు గణిత శాస్త్ర ఉపాధ్యాయులు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సలీం షరీఫ్ పాల్గొని మాట్లాడినారు. శుద్ధ గణితం, గణిత విశ్లేషణ, సంఖ్యాశాస్త్రం, అనంత శ్రేణులు, అవిరామ భిన్నాలు కనుగొనడం ద్వారా గణిత శాస్త్ర అభివృద్ధికి శ్రీనివాస రామానుజన్ అయ్యం గారు ఎనలేని కృషి చేశారన్నారు . శ్రీనివాస రామానుజన్ గారి ఫోటో కి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. శ్రీనివాస రామానుజన్ జీవిత విశేషాలు, గణిత శాస్త్ర అభివృద్ధికి చేసిన కృషిని డిజిటల్ షో ద్వారా



విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు డి మార్కండేయ గారు, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు పాండురంగ చారి, ఎస్ కె. ఖా జా మియా, వేణు కుమార్, ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, లింగయ్య,హేమలత, వీర బ్రహ్మ చారి, చిన్నప్ప, జానకిరామ్, రవి, శ్రీనివాస్, బడుగుల సైదులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వృద్ధుల యోగ క్షేమాలను తెలుసుకున్న జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కౌన్సిల్ చైర్మన్

*మునగాల డిసెంబర్ 21 ప్రభాతవార్త*

వృద్ధుల యోగక్షేమాలను ఇలా లీగల్ సర్వేర్ అథారిటీ కౌన్సిల్ చైర్మన్



శ్రీ వాణి అడిగి తెలుసుకున్నారు. శనివారం మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో ఉన్న ఇందిర వృద్ధ అనాధాశ్రమాని ఆశ్రమాన్ని సందర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆశ్రమంలో ఉన్న వృద్ధులను పరామర్శించి వారి యోగక్షమాలను అడిగి తెలుసుకుని ఆశ్రమంలో ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం పట్ల సంతృప్తిని వ్యక్తపరిచారు. ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు అనాధలకు మానసిక వికలాంగులకు తగు రీతిన ఆహారాన్ని ఇవ్వడం పట్ల అభినందించారు .తదుపరి వృద్ధులకు బ్రెడ్డు ,గ్లాస్ లు పంపిణీ చేశారు. భవిష్యత్తులో ఆశ్రమానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాధాకృష్ణమూర్తి మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్ ఏ ఎస్ ఐ శ్రీనివాస్ రెడ్డి సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ ఆశ్రమ నిర్వాహకులు విజయమ్మ ఆశ్రమ కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి న్యాయవాదులు చింతకుంట్ల రామిరెడ్డి సూర్యాపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి ప్రవీణ్ కుమార్ . మురళి . వీరభద్రరావు లక్ష్మీకాంత్ సత్యనారాయణ పిళ్లై వాస్తు నిర్మాణ్ వెంకట నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

# సేవలను సద్వినియోగం చేసుకోవాలి

*నడిగూడెం, డిసెంబర్ 21, ప్రభాతవార్త*




నడిగూడెం లోని పల్లె దవాఖానా లోని వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీ ప్రసన్న కోరారు. శనివారం జరిగిన జన ఆరోగ్య సమితి సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు . ఈ సందర్భంగా అందుబాటులో ఉన్న సేవలను వివరించారు. ఆరోగ్యం పై మరింత అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. గర్భిణీ స్త్రీ ప్రసవం కోసం అవసరమైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. టీకాలు క్రమం తప్పకుండా వేయాలని, వ్యాధి నిరోధక టీకాలు చిన్నారుల ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయని తెలిపారు. 12 రకాల సేవలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. గ్రామంలో పారిశుధ్యం మెరుగు కోసం ఇతర శాఖ అధికారుల సహకారం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు హరినాథ్, అన్ని శాఖల అధికారులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## కోదాడ వార్త



# ప్రపంచ ధ్యాన దినోత్సవం

*నడిగూడెం, డిసెంబర్ 21, ప్రభాతవార్త*



నడిగూడెం మండలం సిరిపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల1లో శనివారం ప్రపంచ ధ్యాన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ప్రధానోపాధ్యాయులు యన్.ప్రవీణ విద్యార్థులకు ధ్యానం పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూధ్యానం అనేది విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించడానికి సహాయపడుతుందని తెలిపారు.ఈ సందర్భంగా ధ్యానాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యన్.ప్రవీణ, ఉపాధ్యాయులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.


# సైట్ ప్రాబ్లంతో ఇళ్ల సర్వేకు ఆటంకాలు

*.నడిగూడెం, డిసెంబర్ 21, ప్రభాతవార్త*

సైట్ ప్రాబ్లంతో ఇందిరమ్మ ఇళ్ల యాప్ వివరాలు నమోదులో తీవ్ర జాప్యం జరుగుతుందని నడిగూడెంలో సర్వే నిర్వహిస్తున్న సిబ్బంది తెలిపారు. ఈ నెలాఖరు నాటికి సర్వేను పూర్తి చేయాలని ప్రభుత్వం కోరడంతో.సైట్ ప్రాబ్లమ్, సిగ్నల్స్ అందకపోవటం వలన వివరాలు అప్ డేట్ లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఒక్కొక్కరి ఇంటికి 20 నుంచి 30 నిమిషాలు సమయం పడుతుందన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రోజుకు 50 ఇల్లులు సర్వే పూర్తి చేయాలని, సర్వర్ ప్రాబ్లం తో 20 నుంచి 30 ఇల్లు మాత్రమే యాప్ లో వివరాలు నమోదు అవుతున్నాయని తెలిపారు. మండల కేంద్రంలో 1180 మంది లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్లకు అప్లై చేసుకున్నారని, శనివారం నాటికి 270 ఇల్లు మాత్రమే యాప్ లో వివరాలు నమోదు చేశామని తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలన

*నడిగూడెం, డిసెంబర్ 21, ప్రభాతవార్త*



నడిగూడెం మండల పరిధిలో కాగిత రామచంద్రాపురం, కరివిరాల, కేశవాపురం, నడిగూడెం గ్రామాలలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే ను శనివారం సూర్యాపేట హౌసింగ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయ్ సింగ్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె ఎస్ ఎన్ మూర్తి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అనిల్ నాయక్ పరిశీలించారు. అదేవిధంగా నడిగూడెం మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణ స్థలాన్ని కూడా పరిశీలించారు. వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నడిగూడెం గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి ,అబ్దుల్లా , ఎంపీడీవో సయ్యద్ ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్ లో ఘనంగా ధ్యానోత్సవం

**కోదాడ, డిసెంబర్ 21, ప్రభాతవార్త:** స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం మొట్టమొదటి అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ ధ్యాన దినోత్సవానికి హార్ట్ ఫుల్ నెస్ అభ్యసినులు శివ రామ ప్రసాద్ మరియు విజయశ్రీ హాజరై విద్యార్థులకు ధ్యానం యొక్క ఆవశ్యకతను వివరించారు. విద్యార్థినులచే ధ్యానం చేయించటం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ నాగార్జున్ రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ గాంధీ, విద్యార్థినులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను కించ పరచటం అమిత్ షాకు తగదు

## సిపిఎం పట్టణ కార్యదర్శి పల్లె వెంకట్ రెడ్డి

*హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 21, ప్రభాత వార్త :*

పార్లమెంట్ సాక్షిగా హోంమంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం తగదని సిపిఎం పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు. అమిత్ షా అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం మాట్లాడుతూ అమిత్ షా మాటలతో ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం మొదటినుండి రాజ్యాంగాన్ని మార్చాలని,మనువాద లక్షణాల తో కూడిన రాజ్యాంగాన్ని తీసుకురావాలని చూస్తోందన్నారు. బిజెపి ప్రభుత్వ మతచాందస వాద లక్షణాలు షా వ్యాఖ్యలతో వారి నిజస్వరూపం బయటపడినట్లు అయిందన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే పదవులు అనుభవిస్తూ , అత్యున్నత



స్థానంలో ఉన్న వ్యక్తులు మాట్లాడ వలసిన మాటలు కావున్నారు. వెంటనే అమిత్ షా ప్రజలకు క్షమాపణలు చెప్పాలని, పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో విద్యావంతుల వేదిక నాయకులు దేవదానం, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, నాయకులు వట్టేపు సైదులు, పోసనబోయిన హుస్సేన్, పట్టణ కమిటీ సభ్యులు శీలం శ్రీను, తుమ్మ కొమ్మయోన, రేపాకుల మురళి,చిన్నం వీరమల్లు,ఎలక సోమయ్య గౌడ్, పాశం వెంకట నారాయణ, జక్కుల వెంకటే శ్వర్లు, శీలం సాంబయ్య శీలం వెంకన్న,పాశం వీరబాబు, నకినబోయిన శంభయ్య,దుగ్గి వేణు, పంగా వెంకటి,ముసిని శంభయ్య, ఇంటి తిరపయ్య కిషోర్ కుమార్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర హోం శాఖ మంత్రి దిష్టిబొమ్మ దగ్ధం

*భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:*

భారత కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధాన్ని పోచంపల్లి పట్టణ కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి మండల కార్యదర్శి రాజ్యాంగాన్ని నిర్మించినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి పై అన్చిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను భర్త రఫ్ చేయాలని వారు డిమాండ్ చేశారు వారు మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగం నిర్మించడం వలన ఈరోజు ప్రజల ద్వారా ఎన్నుకోబడి పార్లమెంటులో ఉన్న వ్యక్తి భారత రాజ్యాంగ నిర్మాత పై అనుచిత వ్యాఖ్యలు చేయడానికి ఖండిస్తున్నామని నేడు బిజెపి ప్రభుత్వం కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగాన్ని మొత్తం లేకుండా చేయాలని నినాదంతో ఉందని నేడు రాజ్యాంగాన్ని మార్చాలని ప్రయత్నంతో ఒకవైపు రైతు వ్యతిరేక చట్టాలను ఒక వైపు కార్మిక నల్ల చట్టాలను అమలు చేస్తూ మరోవైపు భారత దేశంలో అన్నదమ్ములు కలిసి ఉంటున్న దేశంలో మతాల మధ్య కులాల మధ్య వ్యత్యాసం తీసుకువచ్చి మత ఘర్షణలు కులకర్షణలకు దారి తీసే విధంగా గొడవలను ప్రేరేపిస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని వారు కోరారు ఇప్పటికే దేశంలో రాజ్యాంగాన్ని



మార్చడం కోసం బిజెపి ప్రభుత్వం అనేక విధాలుగా ప్రయత్నాలు కొనసాగిస్తుందని అన్నారు భారత రాజ్యాంగాన్ని పట్ల నిర్లక్ష్యం వహించిన అనుచిత వ్యాఖ్యలు చేసిన ప్రజలు కోరుకునే ప్రసక్తి లేదని భారత రాజ్యాంగాన్ని అవమానపరిస్తే దేశంలో ఉన్న ప్రతి ఒక్కరిని అవమానపరిచినట్లే అని వారు తెలియజేశారు వెంటనే కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్షాను భర్తరఫ్ చేయాలని వారు డిమాండ్ చేశారు వీరితోపాటు ఈ కార్య్ర కమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు పతన కమిటీ సభ్యులు బుగ్గ లక్ష్మయ్య వడ్డేపల్లి యాదగిరి పొన్నముని కృష్ణ నాయకులు రామసాని అనిల్ రెడ్డి ,సాయి కుమార్, కృష్ణపాల్గొన్నారు.

# పోచంపల్లి చేనేత వస్త్రకళ అద్భుతం

## -నిపున్ పాండే, కేంద్ర హ్యాండ్లూమ్ జాయింట్ డెవలప్మెంట్ కమిషనర్

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*



చేనేత వస్త్ర కళ ఎంతో అద్భుతంగా ఉందని వారు తయారు చేసే విధానం ఎంతో ఆకట్టుకున్నదని నిపున్ పాండే కేంద్ర జాయింట్ డెవలప్మెంట్ కమిషనర్ అన్నారు. శనివారం మున్సిపల్ కేంద్రంలో పర్యటించిన జాయింట్ డెవలప్మెంట్ కమిషనర్ పాండే చేనేత కళాకారుల తయారీదారుల మరియు దుకాణదారుల స్థితిగతులు తెలుసుకొనుటకు అదే విధంగా వారి అభివృద్ధి కొరకు భారత ప్రభుత్వం అందించే స్కీములు గురించి వాటిని వాడుకునే విధానం గురించి వారికి ఏ విధంగా లాభం చేకూర్చుతుందని పరిశీలించడం జరిగింది, కేంద్ర ప్రభుత్వం చేనేత కళాకారులకు అందిస్తున్న పథకాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని నూతన డిజైన్లకు నాంది పలకాలని ఆయన కోరడం జరిగింది అంతేకాకుండా చేనేత కళాకారులతో ముఖాముఖిగా మాట్లాడి వారి యొక్క సమస్యలను తెలుసుకొని పరిష్కరించే దిశగా అడుగులు వేయడం జరిగింది, భారతదేశంలో ప్రింటింగ్ చీరల వల్ల చేనేత కార్మికులకు ఎంతో నష్టం వాటిల్లుతుందని దానిని అరికట్టే బాధ్యత కేంద్ర ప్రభుత్వం పూర్తిగా బాధ్యతలు తీసుకొని చేనేత కళాకారులను చేనేత కార్మికులకు రక్షణ కల్పించాలని చేనేత కార్మికులు కోరడం జరిగింది దీనికి సానుకూలంగా స్పందించి చేనేత ప్రింటింగ్ చీరల తయారీదారులపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో చేనేత సేవా కేంద్రం అధికారి అరుణ్ కుమార్, పవన్, పోచంపల్లి టై అండ్ డై అధ్యక్షులు భారత లవ కుమార్, మాజీ అధ్యక్షులు తడక రమేష్, గౌరవ అధ్యక్షులు కర్నాటి బాలరాజ్, ముస్కూరి నరసింహ, ఈపూరి ముత్యాలు, కుడికాల రామ్ నరసింహ, గంజి బాలరాజు, వనం దశరథ, మంగళపల్లి రమేష్, రాపూలు శ్రీనివాస్, భారత అంజనేయులు ,భారత భూషణం, కందగట్ల శంకరయ్య, సీత కృష్ణ, కరివేరు సత్యనారాయణ, పాలాది యాదగిరి ,బిట్ల గణేష్ మరియు చేనేత నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి కొండా సురేఖను కలిసిన ప్రభుత్వ బీర్ల అయిలయ్య

## -నాయిబ్రాహ్మణులతో కలిసి వినతిపత్రం అందజేత

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, పర్యావరణ, అటవీ శాఖల మంత్రి కొండ సురేఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శనివారం మరా ్యదపూర్వకంగా కలిశారు. యాద గిరిగుట్ట ఆలయం అభివృద్ధి పై,అదేవిధంగా దేవస్థాన కళ్యాణ కట్టలో పనిచేయుచున్న నాయి బ్రాహ్మణులను దేవస్థానం ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ యాదగిరిగుట్ట నాయి బ్రాహ్మణులతో కలిసి వినతి పత్రం అందజేశారు. దేవస్థాన కళ్యాణకట్టలల్లో పనిచేయుచున్న 96 మందిలో 63మంది పురుషులు, 33 మంది మహిళలను ఆలయ ఉద్యోగులుగా గుర్తింపు ఇచ్చి వారికి ఉచిత వైద్య సదుపాయాలు, ఆరోగ్య బీమా,జీవిత భీమా కల్పించాలని ఆ వినతిపత్రంలో కోరారు.

# ధ్యానంతోనే మానసిక ప్రశాంతత

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

డిసెంబర్ 21ని ప్రపంచ ధ్యాన దినోత్సవంగా ఐక్యరాజ్య సమితి ప్రకటించిన సందర్భంగా శనివారం ఆర్ట్ అఫ్ లివింగ్ వ్యవస్థాపకులు రవిశంకర్ శిష్యబృందం ఆధ్వర్య ంలో పోలీస్ అధికారి ఆర్ఐ శ్రీనివాస్ సమక్షంలో యాద గిరిగుట్ట సమీపంలో గల రాచకొ ండ పోలీస్ పరేడ్ గ్రౌండ్ సైదాపురం లో ధ్యాన కార్యక్ర మాలు నిర్వహించడం జరిగిం ది. ఈ సందర్భంగా ఆర్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ .. ఇప్పుడున్న సమాజం మానసిక ఒత్తిడితో ఉందని ప్రతిరోజు ధ్యానం చేయడం ద్వారా మానసిక ఆరోగ్యం,ప్రశాంతతో పాటు ఆనందంగా జీవించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు రవి ఉప్పుల, బాలయ్య చింత, కనుకుల వెంకట నరసింహ రెడ్డి,మరియు వివిధ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



# తొలి చుక్క రత్నమాంబ చేసిన సేవలు చిరస్మరణీయం

*తుర్కపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్తమాత*



తొలిచుక్క రత్నమాంబ ప్రజలకు చేసిన సేవలు చిరస్మర ణీయమని తెలంగాణ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు దేవరకొండ నాగరాజు అన్నారు. శనివారం తుర్కపల్లి మండ లం కొండాపూర్ గ్రామంల ోని శ్రీ సర్వశక్తి స్వరూపిణి మాత ఆలయ ప్రాంగణంలో తొలిచుక్క రత్నమా ంబ ద్వాదశ దినకర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా నాలుగు జిల్లాల ప్రజలకు ఆరాధన సేవ కార్యక్రమాలను నిర్వహిస్తూ, శ్రీమాతా ఆశ్రమాన్ని స్థాపించి భక్తుల సాధక బాధకాలను తీరుస్తూ ప్రజా సంక్షేమమే తన జయంగా భావించి ఎన్నో రకాల సమస్యలతో వచ్చిన భక్తులకు పరిష్కారం చూపించి అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓంకార్ ఆశ్రమం సభ్యులు, శ్రీ మాతా ధార్మిక సేవ సమితి సభ్యులు, నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు, కొట్టాల యాదగిరి, వేముల సుధాకర్, పత్తేపురం నరసింహులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అమిత్ షా క్షమాపణ చెప్పాలి

*గరిడేపల్లి, డిసెంబర్ 21, ప్రభాతవార్త*

:భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంట్ సాక్షిగా క్షమాపణ చెప్పాలని మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బొజ్జ పవన్ డిమాండ్ చేశారు. గరిడేపల్లిలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీజేపీ నిజ స్వరూపం తెలిసిందన్నారు. డాక్టర్ అంబేద్కర్ పేరు ఫ్యాషన్ కాదని ఆయన పేరు ఒక విప్లవమని దేశంలో ఏదైనా అతిపెద్ద యుద్ధం జరిగితే అది అంబేద్కరిజమని తెలిపారు. వేల సంవత్సరాల అన్యాయాన్ని అణిచివేతను దోపిడీని ఎదుర్కొని ఖండించిన గొప్పతనం అంబేద్కర్కి చెల్లుతుందని అన్నారు. ఆర్టికల్ 15 ను ఒక వరుసలో రాసి వేల సంవత్సరాల మనువాదుల దోపిడీని ఆయన ముగించారని తెలిపారు. దేశానికి పట్టిన మనువాద వ్యాధిని అంబేద్కర్ ఇజం మాత్రమే అంతం చేస్తుందని ఆయన తెలిపారు. మనువాది హోం మంత్రి అమిత్ షా క్షమాపణ చెప్పి మరోసారి ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయకుండా నివారించాలని ఆయన కోరారు.

# కొనసాగుతున్న ధనుర్మాస ఉత్సవాలు

*హుజూర్ నగర్ రూరల్, డిసెంబరు 21, ప్రభాతవార్త :*



మండలంలోని బూరుగడ్డలో నిశ్రీశాల్మలీకంద ఆదివరాహ లక్ష్మీన ృసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో ధనుర్మాసో త్సవాలు వైభవంగా కొనసాగు తున్నాయి . శనివారం వేకువజామునే సుప్రభాత సేవ తో ప్రారంభించారు . గోదాదేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు జరిపారు. స్వామి అమ్మవార్లకి , ఆల్వార్లకు ఆరాధన తదితర నిత్య పూజలను నిర్వహించారు. ఆండాళ్అమ్మవారికి అరవ పాశురం విన్నవించారు. అనంతరం అమ్మవారికి మంగళశాసనం, గోష్టి నిర్వహించి దేవాలయం ప్రాంగణంలో పల్లకి సేవ జరిపారు. అనంతరం తీర్థ ప్రసాదా లు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో ఆలయ పాలకవర్గం, ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు .

# యాదగిరీషుని విమాన గోపురంకు బంగారు తాపడం పనులకై విరాళం

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి విమాన గోపురంకు బంగారు తాపడం పనుల నిమిత్తం అగ్గన వారు శివరామకృష్ణగౌడ్, స్వప్న దంపతులు, ఎన్ఆర్ఐ భాస్కరరావులు రూ.లక్ష విరాళాన్ని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావుకు అందించారు. ఈ సందర్భంగా విరాళం సమర్పించిన వారికి దేవస్థాన అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లను గావించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజల అనంతరం ముఖ మండపం వద్ద వేదపండితులు వేదాశీర్వచనం అందజేయగా, అధికారులు శ్రీస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.

# అమిత్‌షాను కేంద్ర హోం మంత్రి పదవినుండి బర్తరఫ్ చేయాలి




**మునుగోడు,డిసెంబర్21,ప్రభాతవార్త:** డాక్టర్ బిఆర్ అంబ్కేర్ గురించి,భారత రాజ్యాంగం మీద పార్లమెంటులో అనుచిత వ్యాఖ్యలు చేసిన హోంశాఖ మంత్రి అమిత్‌షాను తక్షణమే మంత్రి పదవినుంచి బర్తరఫ్ చేయాలని మునుగోడు మండల కేంద్రంలో అంబ్కేర్ విగ్రహం వద్ద సిఐటియు,రైతు,డివైఎఫ్ఐ,కెవిపిఎస్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం నలుపురంగు క్లాత్‌లతో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు మాట్లా డుతూ అమిత్‌షాను కేంద్ర హోం మంత్రి పదవినుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.పార్లమెంటులో అంబ్కేర్ పేరు పెట్టుకోవడం ఒక ఫ్యాషన్‌గా మారిందని వ్యాఖ్యానించిన అమిత్‌షా దేవుడు పేరును తరచూ పెడితే స్వర్గం ఏడు రెట్లు గ్యారెంటీ అని అన్నారు.అంబ్కేర్‌ను కించపరిచే ఆర్ఎస్ఎస్ బిజెపి కుల,మతతత్వాన్ని అమిత్ షా పార్లమెంటులో వెల్లడించారన్నారు. విద్యారంగంలో మోడి ప్రభుత్వం బహిరంగంగా దళిత వ్యతిరేక వైఖరిని ప్రదర్శిస్తుందన్నారు.ఈ దుర్మార్గమైన ధారుణమైన అహంకార చర్యలను దేశ ప్రజలు,సమీకరణవాదులు ఖండించాలని సూచించారు. అంబేద్కర్ వాం సత్వాన్ని తుంగలో తొక్కి కఠోరమైన మనువాదాన్ని ముందుకు తీసు కళ్లేందుకు బిజెపి ప్రయత్నిస్తుందని దీనిని ప్రజలు గమనించి బిజెపికి వ్యతి రేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం, ప్రజాస్వామ్యం కోసం అంబేద్కర్ వారసత్వాన్ని కాపాడు కోవడానికి ప్రజా సంఘాలుగా ముందుంటామని తెలిపారు. భావితరాల భవిష్యత్తుకు రాజ్యాంగం ఒక దిక్సూచి అని కొనియాడారు. ఇలాంటి చర్యలు పునరావృతం అయితే బిజెపి బలమైన పోరాటాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్య క్రమంలో ప్రజా సంఘాల నాయకులు యాసరని శ్రీను,చిక్కుల నరసింహ, వేముల లింగస్వామి,కెవిపిఎస్ వంటపాక అయోధ్య,భవన నిర్మాణ కార్మిక వెంకట్రావు, ఎర్ర మహేందర్,జిపి వర్కర్స్ ఇద్దమ్మ, అండాలు, ఇందిరమ్మ, మిడ్డేమిల్ గంగుల దమయంతి, అలివేలు,మల్లమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# ఏపిజీవిబీ బ్యాంకు సేవలకు తాత్కాలిక అంతరాయం

**..ఏపిజివీబి టిజిబిలో విలీనం**
**...సేవలలో ఎలాంటి మార్పు ఉండదు**
**...ఖాతాదారులు అత్యవసర లావాదేవీలు 27లోపు చేసుకోవాలి**
**...బ్యాంక్ మేనేజర్ మహాలక్ష్మి**



**నాంపల్లి,డిసెంబర్21,ప్రభాతవార్త:** నాంపల్లి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు(ఏపిజీవిబి) ఖాతాదారులకు ఈ నెల 28నుండి 31 వరకు బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉండకపోవచ్చని నాంపల్లి ఏపిజీవిబి బ్యాంక్ మేనేజర్ మహాలక్ష్మి తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లా డుతూ బ్యాంకు సేవలకు తాత్కాలిక అంతరాయం మాత్రమే ఉంటుందని, ఖాతా దారుల బ్యాంకు సేవలు యధావిధిగా కొనసాగనున్నట్లు తెలిపారు .భారత ప్రభుత్వ ఆర్థిక సేవల విభాగం నుండి డిఎఫ్ఎస్‌వారి ఆదేశానుసారం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు సేవలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మాత్రమే పరిమితం అవుతున్నాయని,తెలంగాణ రాష్ట్రంలో ఏపిజీవీబీ శాఖలు తెలంగాణ గ్రామీణ బ్యాంకు(టిజిబి)లో విలీనం చేయబడి తమ కార్యకలాపాలను కొనసాగిస్తాయని ఆమె తెలిపారు.ఈ విభజన క్రమంలో ఏర్పడే సాంకేతిక సమస్యల కారణంగా ఈ నెల 28నుండి 31వరకు బ్యాంకుసేవలు,అన్ని లావాదేవీలు బ్యాంకింగ్ యుపిఎల్ ,ఎటిఎం,మొబైల్ బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉండవని,తాత్కాలిక అంతరాయం దృష్ట్యా ఖాతాదారులు ముందుగా,లేదా తదుపరి బ్యాంకు సేవలు వినియోగించు కోవాలని కోరారు. ఏపిజీవీబి నుండి టిజిబి పేరుతో యుపిఐ రిజిస్టర్ చేసుకోవాలని, టిజిబి మొబైల్ బ్యాంకింగ్ అప్లికేషన్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలన్నారు.ఇట్టి అసౌకర్యానికి చింతిస్తూ ఖాతాదారులు సహకరించి అత్యవసర లావాదేవీలు 27లోగా పూర్తి చేసుకోవాలన్నారు.ఈ సమావేశంలో బ్యాంకు సిబ్బంది ఫీల్డ్ ఆఫీసర్ అనిల్,క్యాషియర్ అనిల్,బ్యాంకు మిత్ర కామిశెట్టి సైదమ్మ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వే పరిశీలన

**..కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు**



**మునుగోడు,డిసెంబర్21,ప్రభాతవార్త:** ప్రజా పాలనలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లకు ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల యొక్క ఇంటింటి సర్వేను కాంగ్రెస్ పార్టీ మునుగోడు పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 12నుండి చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వేను గ్రామపంచాయతీ కార్యదర్శి తమ టీం అధికారులతో అర్హులైన లబ్దిదారులను గుర్తించే ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పారదర్శకంగా జరుగు తుందని తెలిపారు. రాజకీయ నాయకులు మద్యవర్తులు ఎలాంటి ప్రలోభాలకు గురి చేసినా వారిని నమ్మి మోసపోవద్దని గ్రామ ప్రజలకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్‌రెడ్డి అండగా ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి పి.రాజశేఖర్‌రెడ్డి,జూనియర్ అసిస్టెంట్స్ పారిజాత, స్పందన, నాయకులు దుబ్బ ప్రభాకర్,డప్పు స్వామి,పాల్గొన్నారు.

## వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**చింతపల్లి,డిసెంబర్21,ప్రభాతవార్త:** వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ మాజి సిఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను చింతపల్లి మండల కేంద్రంలో పానుగంటి రాము ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.జగన్ పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలోని వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి పండ్లు, బ్రెడ్, బిస్కెట్లు పంపిణి చేశారు.భోగరాజు మధుసూదన్ 25 కెజిల బియ్యాన్ని ఆశ్రమానికి అందజేసి తమ ప్రియతమ నేతలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.వైఎస్ జగన్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ప్రవాసులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చాట్ల కిషన్,కొప్పుల రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.



## డాన్‌బోస్కో కళాశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు




**చండూరు,డిసెంబర్21,ప్రభాతవార్త:** స్థానిక డాన్‌బోస్కో కళాశాలలో క్రిస్మస్ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ రాజేష్ క్రిస్మస్ కేక్ కట్ చేసి పండుగ శుభా కాంక్షలు తెలుపుతూ ఈ పండుగ ప్రేమకు ప్రతిరూపం అని, ప్రపంచంలో ప్రేమ మాత్రమే శాశ్వతం అని యేసు ప్రభువు తన జననంతో ప్రపంచానికి ప్రేమను పంచాడని కొనియాడారు.అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ బాలశౌరిరెడ్డి మాట్లాడుతూ ప్రపంచం అంతా జరుపుకునే అతి పెద్ద పండుగ క్రిస్మస్ అని ,ఈ పండుగ తెలుగు ప్రజలందరికీ ఆనందాన్ని,సంతోషాన్ని ప్రసాదించాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఏర్పాటు చేసిన క్రిబ్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.




## మరియా నికేతన్ పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**...ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎంఈవో సుధాకర్‌రెడ్డి**




**చండూరు రూరల్,డిసెంబర్21,ప్రభాతవార్త:** మరియా నికేతన్ పాఠశాలలో శనివారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంఈవో సుధాకర్‌రెడ్డి పాల్గొని పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి వారిని అభినందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచమంతా సంబరంగా జరుపుకునేప ఏకైక పండుగ క్రిస్మస్ పండుగ అన్నారు.దేవుడు ఎంతో ప్రేమించిన తన ఏకైక కుమారుని మనకు ప్రసాందించా దన్నారు.విద్యార్థులు ఉన్నతశిఖరాలను అధిరోహించ డానికి నిరంతర శ్రమ,పట్టుదల,క్రమశిక్షణతో కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల విజయాలలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సిస్టర్ బాలశౌరి ముత్తు, ప్రిన్సిపాల్ సిస్టర్ కల్పన, సిస్టర్ జస్సింత,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలి

**...పిడి శేఖర్‌రెడ్డి**



**చింతపల్లి,డిసెంబర్21,ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాలలో మొక్కల సంరక్షణకు మండల,గ్రామస్థాయి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఉపాధిహామి పిడి శేఖర్‌రెడ్డి అన్నారు.శనివారం మండలపరిధిలోని నసర్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వన నర్సరీని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ పథకంలో భాగంగా గ్రామాలలో ఏర్పాటు చేసిన మొక్కల సంరక్షణ బాధ్యత గ్రామస్థాయి అధికారులు తీసుకోవాలని సూచించారు.నర్సరీలలో ఏర్పాటు చేసిన మొక్కలను ప్రతిరోజు పరిశీలించాలన్నారు.ఉపాధిహామీ పథకంలో గ్రామాలలోని కూలీలకు పని కల్పించేందుకు పంచాయతీ కార్యదర్శులు చర్యలు చేపట్టాలన్నారు.ప్రభుత్వం గ్రామాలలో మొక్కలు నాటేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టిందని అన్నారు.ఉపాధిహామీ పథకంలో ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా పారదర్శికంగా పనులు నిర్వహించాలని సూచించారు.ఆయన వెంట దేవరకొండ క్లస్టర్ ఏపిడి యామిని, ఎంపిడివో సుజాత,ఏపివో శౌరిరెడ్డి,ఉపాధిహామీ సిబ్బంది,గ్రామ పంచాయతీ కార్యదర్శులు,తదితరులు ఉన్నారు.

## శ్రీనివాస్‌ను పరామర్శించిన మాజి శాసన సభ్యులు



**నార్కట్‌పల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త** నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన మునుకుంట్ల శ్రీనివాస్ ఇటీవలి రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య శనివారం ఆయన నివాసానికి వెళ్ళి పరమార్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడి ఎటువంటి సహాయం కావాలన్నా అందిస్తామని అన్నారు.

# సామాజిక బాధ్యతను ముందుకు నడిపే సాధనాలు పరిశోధనలు

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త*

"సా విద్యయే విముక్తయే" అనే విధంగా సామాజిక బాధ్యతను ముందుకు నడిపే సాధనాలుగా పరిశోధనలు జరగాలని మహాత్మాగాంధి విశ్వ విద్యాలయం ఉపకులపతి ఖాజా అల్తాఫ్ హుస్సేన్ అన్నారు. గత పది రోజులుగా మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం మేనేజ్మెంట్ విభాగం ఆధ్వర్యం లో ఐసిఎస్ఎస్ఆర్ పదిరోజుల రిసర్చ్ మెథడాలజి శిక్షణ కార్యక్రమం ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయి మాట్లాడారు. జాతీయ స్థాయి కార్యక్రమాన్ని ఎంజియు మేనేజ్మెంట్ విభాగం నిర్వహించడం, జాతీయ స్థాయిలో ప్రతిష్ఠాత్మకమైన సంస్థల నుండి అధ్యాపకులను పరిశోధకులను భాగస్వాములనే చేయడం ద్వారా ఎంజియు ప్రతిష్ఠ పెంచారని అభినందించారు. జాతీయ స్థాయిలో నిర్వహించే ఎటువంటి కార్యక్రమానికైనా విలువైన మానవ వనరుల అధ్యాపక సమూహం ఉన్నట్లుగా భావించాలని అన్నారు. సంక్లిష్టతలను సానుకూలతలుగా మార్చే సమాజ హితైషి సాధనాలుగా పరిశోధనలు ముందుకు సాగాలని సూచించారు. పది రోజుల పరిశోధనల శిక్షణ కార్యక్రమం అందించిన జ్ఞానంతో ప్రతి ఒక్కరూ నాలుగు పరిశోధన పత్రాలను ప్రామాణిక జర్నల్స్‌లో ప్రచురించాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలోని అన్ని అంశాలను నిశితంగా పరిశీలిస్తూ సమ్మిళిత సమాజం కోసం పరిశోధనలు సాగినప్పుడు శిక్షణ కార్యక్రమాలకు నిజమైన సార్థకతగా భావించాల్సి ఉందన్నారు. రిజిస్ట్రార్ మరియు కోర్సు కోఆర్డినేటర్ అలువాల రవి మాట్లాడుతూ జాతీయ స్థాయి కార్యక్రమం ప్రేరణగా మరిన్న కార్యక్రమాలను రూపొందించనున్నట్లు తెలిపారు. పరిశోధన, రైటింగ్, సాంకేతిక పద్ధతులు వంటి అంశాలపై మొత్తం 32 సెషన్లలో జరిగిన కార్యక్రమం ద్వారా విలేవైన మానవవనరులను దేశానికి అందిచినట్లు కోర్సు కోఆర్డినేటర్లు వివరించారు. కార్యక్రమంలో మిర్యాల రమేష్, డీన్ సరిత, ప్రిన్సిపల్ డా॥మారం వెంకట రమణారెడ్డి, డా॥లక్ష్మీప్రభ, డా॥సబీనా హెరాల్డ్, డా॥సూరం శ్వేత, డా॥జక్కా సురేష్ రెడ్డి తదితర అధ్యాపకులు, దేశవ్యాప్తంగా వివిధ విశ్వవిద్యాలయాల్లో పరిశోధకులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రాజెక్టులకు నిధుల విడుదలపై క్షీరాభిషేకం

*కట్టంగూర్, డిసెంబర్ 21, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర శాసనసభలో నకిరేకల్ నియోజకవర్గానికి సంబంధించి ధర్మారెడ్డిపల్లి, పిల్లాయిపల్లి కాల్వ మిగులు పనుల కోసం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సహకారంతో ధర్మారెడ్డిపల్లి, రూ.123.98 కోట్లు, పిల్లాయిపల్లి రూ.86.22 కోట్లు నిధులు విడుదల చేసిన సందర్భంగా కట్టంగూర్ మండలం కేంద్రంలో యువజన కాంగ్రెస్, యన్.యస్.యు.ఐ ఆధ్వర్యంలో ధన్యవాదములు తెలియజేస్తూ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంల చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా యన్.యస్.యు.ఐ. రాష్ట్ర నాయకులు కొమ్మనబోయిన సైదులు యాదవ్, నకిరేకల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ముక్కాముల శేఖర్ లు మాట్లాడుతూ రామన్నపేట, చిట్యాల, నార్కెట్ పల్లి మండలాల ప్రజల చిరకాల కోరికను నెరవేర్చిన నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశానిక ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఎమ్మెల్యే వీరేశం సహకారంతో



నకిరేకల్ నియోజక వర్గం సాగు, తాగునీటి రంగంలో అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతుందని, ఉదయసముద్రం నుండి బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టు పూర్తి చేసి ఈ నియోజకవర్గం లో లక్ష ఎకరాలు సాగుదల కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. త్వరలో ఐటిపాముల రిజర్వాయర్ల రూపాయలతో పూర్తిచేసి ఆయకట్టు సాగుదలకు నిరంతర కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అల్దాస్ మహేష్, పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, కత్తుల శంకర్, వేముల సత్యనారాయణ, మేకల అభిరామ్, కడారి అభిరామ్, దాసరి సంజయ్, గంజి సాయి, సుంకర బోయిన పరమేష్, శ్రీపాద జగదీష్, శిరీషాల వెంకట్, యకాల మహేష్, ఇంద్రారెడ్డి, వినోద్, రాజు, శేఖర్, ప్రవీణ్, మహేష్, నరేష్ పాల్గొన్నారు.

# విద్య వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలి

*కట్టంగూర్, డిసెంబర్ 21, ప్రభాతవార్త*



నల్లగొండలో జరగనున్న టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర 6 వ విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయలని టీఎస్ యుటిఎఫ్ నాయకులు పిలుపు నిచ్చారు. టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మహాసభల గోడపత్రికలను మండల విద్యాశాఖాధికారి అంబటి అంజయ్య, అయిటి పాముల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాల కె.బద్రీనారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జడ్పీ హైస్కూల్ కట్టంగూరులో టీఎస్ యుటిఎఫ్ కట్టంగూరు మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర 6వ మహాసభల గోడపత్రికను మండల విద్యాశాఖ అధికారి అంబటి అంజయ్య, అయిటిపాముల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు కె.బద్రినారాయణ సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ మిట్టపల్లి మురళయ్య మాట్లాడుతూ విద్య,వైజ్ఞానిక మహాసభలు నల్లగొండలో జిల్లా కేంద్రంలోని లక్ష్మీ గార్డెన్స్ ఫంక్షన్ హాల్లో డిసెంబర్ 28, 29, 30 తేదీలలో జరుగుతున్నాయని, ఇట్టి మహాసభలకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కట్టంగూరు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పుట్ట రాములు, దేశపాక కృష్ణ, ఉపాధ్యక్షురాలు కనకదుర్గ, సీనియర్ నాయకులు యన్.రాజశేఖర్ రెడ్డి, జె. మీనయ్య, నామ వెంకటేశ్వర్లు, సౌజన్య, మంగ పాల్గొన్నారు.

# మూఢనమ్మకాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించాలి వీరస్వామి

*నార్కట్పల్లి డిసెంబర్23 ప్రభాతవార్త*

అక్కెనపల్లి గ్రామంలో మంత్రాల నెపంతో దాడి జరిగిన బిక్కంటి పుల్లమ్మ కుటుంబ సభ్యులను మానవ హక్కుల వేదిక నల్లగొండ జిల్లా అధ్యక్షులు అక్కెనపల్లి వీరస్వామి ఆధ్వర్యంలో ని జ నిర్ధారణకు బాధిత కుటుంబాన్ని కలవడం జరిగింది. అక్కడ బాధితులు మానవహక్కుల వేదిక వారితో మంత్రాల నెపంతో మాపై హత్య ప్రయత్నం జరిగిందని గ్రామంలో ఉన్న ప్రజలు మమ్మల్ని చులకన భావంతో చూస్తున్నారని చెప్పుకొని బాధపడ్డారు. కొంతమంది వారి స్వార్థం కోసం ప్రజలను మూఢనమ్మకాలతో భయభ్రాంతులకు గురి చేసి గ్రామాలలో దాడులు జరగడానికి కారణం అవుతున్నారని మా పరిశీలనలో తెలిందని అన్నారు .ఈ విషయం పై ఇప్పటివరకు ప్రభుత్వ పరంగా అక్కని పల్లి గ్రామంలో మూఢనమ్మకాలపై ఎటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించలేదని అన్నారు. ఇట్టి విషయం మీద మానవ హక్కుల వేదిక నల్లగొండ జిల్లా వారు అక్కనపల్లి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్య పరచాలని నార్కట్పల్లి ఎస్సై గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు చింతమల్ల గురువయ్య, ప్రధాన కార్యదర్శి అద్దంకి దశరథ, సహాయ కార్యదర్శి సిహెచ్ కాశీరాం, గడ్డం వెంకట్రమణ తదితరులు పాల్గొన్నారు.






# పూర్తిస్థాయిలో పనులు ప్రారంభించాలి - కలెక్టర్

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త*



బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టు కింద ఎడమ కాలువ పనులను ఈ నెల 25లోపు పూర్తిస్థాయిలో మొదలు పెట్టాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం నల్లగొండ ఆర్డిఓ కార్యాలయంలో రెవెన్యూ ఇంజనీరింగ్ అధికారులతో బ్రాహ్మణ వెల్లెంల ఎడమ కాలువ పనులపై సమీక్ష నిర్వహించారు. ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకం కింద కాలువల నిర్మాణానికి ఇదివరకే రాష్ట్ర ప్రభుత్వం 32 కోట్ల రూపాయలను విడుదల చేయడం జరిగిందని, ఇందులో భాగంగా ప్రత్యేకించి బ్రాహ్మణ వెల్లెంల లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ పనులు మొదలు పెట్టానలన్నారు. ఈ కాలు వెళ్ళే గ్రామాల రైతుల నుండి సేకరించిన భూములకు సంబంధించి పాసుబుక్కులు, ఇతర ధ్రువపత్రాలు అక్విటెన్స్‌లను సేకరించి ఈ నెల 25లోపు పూర్తిస్థాయిలో కాలువ పనులు మొదలుపెట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డిఓ వై.అశోక్‌రెడ్డి, బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టు డిఈ విఠలేశ ్వర్, తహశీల్దార్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ఆర్యవైశ్య సంఘం జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవాన్ని విజయవంతం చేయాలి

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 21*




ఇటీవల నూతనంగా ఎన్నికైన నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య సంఘం కమిటీ పదవి ప్రమాణ స్వీకారం నేడు అనగా 22 ఆదివారం నాడు స్థానిక బండారు గార్డెన్స్ లో ఘనంగా చేపట్టినట్లు ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడు తేలుకుంట్ల చంద్రశేఖర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఊర లక్ష్మణ్ ,ప్రధాన కార్యదర్శి లక్ష్మి శెట్టి శ్రీనివాస్ ,ఆర్యవైశ్య సంఘం తక్షణ మాజీ అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు ,ఆర్యవైశ్య సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య లు కోరారు .శనివారం సాయంత్రం స్థానిక ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథులుగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరావది లక్ష్మీనారాయణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాలవ సుజాత .శాసనమండలి మాజీ సభ్యుడు బుగ్గారం దయానంద్. పోలీస్ హౌసింగ్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఊరే లక్ష్మణ్ తో పాటు రాష్ట్ర జిల్లాలోని వివిధ హోదాలలో ఉన్న ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన నున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు నాంపల్లి నరసింహ తేలుకుంట్ల జానయ్య సోమచంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# వచ్చే సర్పంచ్ ఎన్నికల్లో ప్రజాశాంతి పార్టీ తరపున యువ అభ్యర్థులు

### గత పాలకులు, ప్రస్తుత పాలకులు తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేశారు కే ఏ పాల్



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 21** నల్గొండ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సీఎం కాగల వ్యక్తి అని.. కానీ కాంగ్రెస్ పార్టీలో కోమటిరెడ్డి బ్రదర్స్ కు అన్యాయం జరుగుతోందని పాల్ అన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ తన వెంట వస్తే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి బ్రదర్స్ ఆర్ ఆర్ టాక్స్ వసూలు చేస్తు న్నారన్న ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. కోమటిరెడ్డి బ్రదర్స్ ప్రజాశాంతి పార్టీలో చేరాలని, కోమటిరెడ్డి బ్రదర్స్ రేవంత్ రెడ్డి కన్నా వెయ్యిరెట్ల బలం కలిగిన సీనియర్ కాంగ్రెస్ నాయకులని తెలిపారు. ఒక బ్రదర్ సీఎం క్యాండిడేట్ అయితే తమ్ముడు హోమ్ మినిస్టర్ క్యాండిడేట్ కలిగిన వాళ్లని, ఇంత బలం ఉన్నా గాని నల్లగొండ జిల్లాకు వీరు చేసిందేమీ లేదని ఆరోపించారు. రోడ్లు భవనాల శాఖ మంత్రి సొంత జిల్లాలో రోడ్లు అద్వానంగా ఉన్నాయని, దేవరకొండ నుంచి నల్లగొండ రోడ్డు మార్గం ప్రయాణం చేస్తే చాలు వీరి పాలన ఎలా ఉందో ప్రజలకు తెలిసి పోతుందన్నారు. గత ప్రభుత్వాలు శంకుస్థాపన చేసిన వాటిని ప్రారంభం చేసి మేమే చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం గప్పాలు కొడుతోందని ఆరోపించారు కే ఏ పాల్. నల్లగొండ దత్తత తీసుకుంటా అన్న కేసీఆర్ కనుమరుగై పోయా డన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి బ్రదర్స్ ళిళి టాక్స్ వసూళ్లు చేస్తున్నారని తనకు ఫిర్యాదులు వస్తున్నాయని పాల్ తెలిపారు. కేటీఆర్ తప్పులు చెస్తే అరెస్టు చేయాలని, కానీ రాజకీయ కక్షతో కాదని పాల్ చెప్పారు. అంతకంటే ముందు వందల మంది తప్పులు చేసిన వారు మోసం చేసిన వారు ఉన్నారని, వాళ్ళను రేవంత్ రెడ్డి ఎందుకు అరెస్ట్ చేయడం లేదని కే ఏ పాల్ ప్రశ్నించారు. ఆర్ కృష్ణయ్య లాంటి మంచి నేత కూడా బీజేపీ కీ సపోర్ట్ చేయడం బాధాకరమని పాల్ అభిప్రాయ పడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు తన పార్టీకి మద్దతు ఇవ్వాలని కేఏ పాల్ పిలుపు నిచ్చారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక తెలంగాణ ప్రభుత్వం లక్ష కోట్ల అప్పు చేసిందని తెలిపారు. ఆర్ఆర్ టాక్స్ కట్టని వారి బిల్డింగులు హైడ్రా పేరుతో 432 బిల్డింగులు కూల్చారని, పర్మిషన్లు ఇచ్చిన ఐఏఎస్ ఐపీఎస్ అధికారులను, ఇంజనీర్లను, ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. నల్గొండ లో ఔటర్ రింగ్ రోడ్డు మాటల్లోనే గాని చేతల్లో లేదని విమర్శించారు కే ఏ పాల్. ఉమ్మడి రాష్ట్రం నుండి ఐదు శాతం ఉన్న రెడ్డిలు 12సార్లు ముఖ్య మంత్రి పదవులు అనుభవించారని, 60 శాతం ఉన్న బీసీలు ఆంధ్ర, తెలంగాణలో ఒక్క బీసీ ముఖ్యమంత్రి కాలేదని తెలిపారు. కాంగ్రెస్ , బిఆర్ఎస్ రెండు ఒకటేనని, బీసీలపై ప్రేమ ఉంటే బిసి ముఖ్యమంత్రిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రతి నిదులు, కోమటి రెడ్డి బ్రదర్స్ అందరూ రాజీనామా చేసి ప్రజాశాంతి పార్టీలో చేరితే కచ్చితంగా గెలుస్తారని వారికి కూడా తెలుసు అని.. వారికి రాజకీయ అనుభవం ఉందని కే ఏ పాల్ తెలి పారు. 100 అభివృద్ధి తాను చేసి చూపిస్తానని, అప్పులు కూడా తీరుస్తానన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ వీరిద్దరి వల్ల అభివృద్ధి కాదని ప్రజలకు తెలిసిపోయిందని, గ్రామాల్లో బిజెపి పార్టీ నామమాత్రం గానే ఉందని.. అందుకే ఈ పార్టీలను గుడ్ బై చెప్పి వచ్చే స్థానిక ఎన్నికలలో బీసీ మద్దతు పార్టీగా ప్రజాశాంతి పార్టీలో చేరాలని పిలుపునిచ్చారు. ఈసారి సర్పంచ్ ఎన్నికలో గెలిచేవారు తమ పార్టీలోకి రావాలని, తద్వారా ఊర్లను అభివృద్ధి చేస్తానని వెల్ల డించారు. తెలంగాణ ను బంగారు తెలంగాణగా మారు స్తానని, ఈసారి తెలంగాణలో బీసీ పాలన రావాలి అని కోరుకుంటున్నానని, ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులు 2000, 3000రూ ఇచ్చి ఓటర్లను గొర్రెలుగా తయారు చేస్తున్నారని ఆరోపించారు. మోహన్ బాబు తో మాట్లాడించి మీడియాతో క్షమాపణలు చెప్పించానని, మీడియా మిత్రులకు ఏ సమస్య ఉన్నా తాను అండగా ఉంటానని తెలిపారు. చంద్రబాబు, రేవంత్ రెడ్డి గురు శిష్యులని... ఎవరి పాలన బాగుందంటే ఎవరు మర్డర్ బాగా చేశారు.. అడిగినట్లుందని ఎద్దేవా చేశారు కే ఏ పాల్. ప్రెస్ మీట్ అనంతరం ప్రెస్ క్లబ్ కు మొదటిసారి విచ్చేసిన డాక్టర్ కేఏ పాల్ కు నల్లగొండ ప్రెస్ క్లబ్ తరఫున జ్ఞాపిక అందజేశారు.




## ఘనంగా సెమీ క్రిస్మస్ సెలబ్రేషన్ వేడుకలు

### పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి



**నల్గొండ ప్రభాతవార్త డిసెంబర్ 21** నల్లగొండ పట్టణంలోని మేళ్ల దుప్పలపల్లి రోడ్ ప్రతీక్ రెడ్డి కాలనీ గల లిదిళిది చర్చిలో శనివారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వజ్జ రమేష్ యాదవ్ పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులందరికీ ముందస్తుగా క్రిస్మస్ శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎం పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, పాస్టర్ చరణ్ కుమార్, సిస్టర్ పవిత్ర, యువజన కాంగ్రెస్ నల్గొండ నియోజకవర్గ అధ్యక్షులు మామిడి కార్తీక్, అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ కంచర్ల ఆనంద్ రెడ్డి, జావేద్, లక్ష్మయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం పన్నెండవ రోజు నిరవధిక సమ్మె



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 21** నల్గొండ జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయము ముందు తమను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ పన్నెండవ రోజు నిరవధిక సమ్మె ఉధృతంగా కొనసాగుతుంది. విద్యాశాఖలోని సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులుగా రాష్ట్ర వ్యాప్తంగా 19300 మంది నల్గొండ జిల్లాలో దాదాపుగా 1100 మంది వివిధ విభాగాలుగా పనిచేస్తున్నారు. గత 20 సంవత్సరాలుగా విద్యాశాఖ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తూ ఉన్నారు. సరైన వేతనాలు అందక ఇబ్బంది పడుతున్నారు. ఈ రోజు ఆర్ట్ మరియు క్రాఫ్ట్ ఉపాధ్యాయులు వారి యొక్క కళా నైపుణ్యాలు ప్రదర్శించారు. రోడ్డు పైన చదువుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆవేదన వినాలని, రెగ్యులర్ చేస్తానని హామీ ఇచ్చి మౌనంగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే మాకు న్యాయం చేయాలని లేని యెడల సమ్మె ఉధృతం చేస్తామని తెలిపారు. గత సంవత్సరం వీరు చేసిన నిరసన కార్యక్రమాలకు 13.09.2023 న హన్మకొండ లో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు విద్యా శాఖ లోని సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల అందరిని రెగ్యులర్ చెయ్యాలని ఆ లోపు తక్షణమే పే స్కెల్ అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. 20 సంవత్స రాలుగా అతి తక్కువ వేతనాలతో శ్రమ దోపిడీకి గురి అవుతున్నామని, మా విలువైన జీవిత కాలం మొత్తం ప్రభుత్వాలు దోచుకున్నాయని, పెరిగిన నిత్యావసర ధరల వలన బ్రతకలేక చస్తున్నామని ఆవేదన, భారత దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం వెంటనే అమలు చెయ్యాలని వేడుకుంటున్నారు వీరి యొక్క న్యాయమైన డిమాండ్లు. 1. సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలి. అప్పటివరకు పే స్కేల్ అమలు చేయాలి. 2. ప్రతి ఉద్యోగికి జీవిత బీమా 10 లక్షలు, ఆరోగ్య బీమా 10 లక్షల సౌకర్యం కల్పించాలి. 3. సమగ్ర శిక్ష ఉద్యోగులలో 61 సంవత్సరాల నుండి పదవి విరమణ చేసిన వారికి బెనిఫిట్స్ కింద 25 లక్షలు ఇవ్వాలి. 4. ప్రభుత్వ మరియు విద్యాశాఖ నియామకాలలో వెయిటేజ్ కల్పించాలి. 5. సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ రి ఎంగేజ్ విధానాన్ని ఎత్తివేయాలి. జిల్లాలో ఉన్న 1111 ఉద్యోగులు ఈ కార్యక్రమానికి ప్రతిరోజు హాజరవుతూ ప్రభుత్వం హామీ ఇచ్చేవరకు మా నిరవధిక దీక్షను ఇలాగే కొనసాగిస్తామని సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మొలుగూరి కృష్ణ మరియు బొమ్మగాని రాజులు తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వాణాలు రాష్ట్ర ప్రతినిధులుగా రాష్ట్ర అసోసియే ప్రెసిడెంట్ క్రాంతికుమార్ , రాష్ట్ర కార్యదర్శి కంచర్ల మహేందర్ , గౌరవ సలహాదారులు ఎమ్. నీలాంబరి పాల్గొన్నారు. మహిళా ఉద్యోగులు అత్యధిక సంఖ్యలో పాల్గొని సమ్మెకు సంఘీభావం తెలియజేయడం జరిగింది. సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ చంద్రశేఖర్, మహిళా అధ్యక్షురాలు గుమ్మల మంజులారెడ్డి, మహిళా కార్యదర్శి సావిత్రి, అసోసియేట్ ప్రెసిడెంట్ వి. సావిత్రి , కోశాధికారి పుష్పలత సాయిల్ , ఉపాధ్యక్షులు వెంకట్, జి వెంకటేశ్వర్లు, ఎర్రమల్ల నాగయ్య, ప్రచార కార్యదర్శి చందపాక నాగరాజు, బంటు రవి, లలిత, కొండయ్య, యాదయ్య, యాట



వెంకట్, జి వెంకటేశ్వర్లు, ధార వెంకన్న, శ్రీనివాస్, వి రమేష్, వసంత, సుజాత, నిరంజన్, వెంకటకృష్ణ, నాగయ్య తదితరులు పాల్గొన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉపాధ్యాయ సంఘాలు మరియు రాజకీయ పార్టీలు మద్దతు పలికాయి. కలెక్టర్ ఆఫీస్ ముందు జరిగిన సమ్మెకు వివిధ ఉపాధ్యాయ సంఘాలు పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మరియు టీపీసీసీ అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డితెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుండిగల్ యాదగిరి బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు గాదగోని మహేష్ గౌడ్పీఆర్టియు పిఎ పల్లి మండల అధ్యక్షులు కె మూన ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్హాజరై మద్దతు తెలిపారు.

## పార్టీ బలోపేతానికి బూత్ కమిటీలే కీలకం

### బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పబ్బు వెంకటేశ్వర్లు గౌడ్

**కట్టంగూర్, డిసెంబర్ 21, ప్రభాతవార్త** బిజెపి పార్టీ బలోపేతానికి బూత్ కమిటీల కీలకమని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ పేర్కొ న్నారు. ఈ మేరకు శనివారం మండలం మును కుంట్లలో బూత్



కమిటీల నియామకానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూతు లెవల్ నుంచే బిజెపిని పటిష్టం చేయాలని, అందుకు బూతు కమిటీ కన్వీనర్లు, సభ్యులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతన బూత్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో 188, 189,190 బూత్ అధ్యక్షులుగా ముడుసు శంకర్, మండల హరికృష్ణ, సుక్క నర్సింహ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు మండల వెంకన్న, పాదూరి వెంకటరెడ్డి, కోమటి భాస్కర్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గున్నాల నాగరాజు, నీలం నాగరాజు, బత్తిని నాగరాజు, జలంద్రచారి, పెద్ది సతీష్, పర్నె సంతోష్ రెడ్డి పాల్గొన్నారు.

## బడ్జెట్ సమావేశాల్లోనే ఆశాలకు వేతనాన్ని నిర్ణయించాలి

***కట్టంగూర్, డిసెంబర్ 21, ప్రభాతవార్త***

డిసెంబర్ 25వ తేదీన జరిగే ఆశా వర్కర్ల బస్సు జాతను జయప్రదం చేయాలని ఆశా వర్కర్లు పిలుపునిచ్చారు. ఈ మేరకు కట్టంగూరు మండల కేంద్రంలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద అందుకు సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యురాలు చెరుకు జానకి, మండల కార్యదర్శి భూపతి రేణుకలు మాట్లాడుతూ ఆశాలకు రూ.18వేల కనీస వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 25న నల్లగొండలో జరిగే బస్సు జాత బహిరంగ సభలో ఆశాలందరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సైదమ్మ, జ్యోతి, శైలజ, సంధ్య పాల్గొన్నారు.

# ఊరూరా ఆరోగ్య సమ్మేళనాలు విజయవంతం చేయాలి: కొండవీటి మధుసూదన్ రెడ్డి

*బీబీనగర్ డిసెంబర్ 21, (ప్రభాతవార్త):*
ఇంటింటా ఆరోగ్యం దేశానికి సౌభాగ్యం అనే నినాదంతో ఆరోగ్యో ద్యమం లో భాగంగా కిడ్స్ కిడ్స్ కింగ్ డమ్ గ్రామర్ హై స్కూల్ ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఊరూరా ఆరోగ్య సమ్మేళనాలు( సైన్స్ ఫెయిర్) నిర్వహిస్తున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ కొండవీటి మధుసూదన్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని కిడ్స్ కింగ్ డమ్ గ్రామర్ హైస్కూల్లో శనివారం ఊరుల ఆరోగ్య సమ్మేళనాల కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం పాఠశాలలో సైన్స్ ఫేర్ ప్రారంభించారు. విద్యార్థులచే ఏర్పాటుచేసిన సైన్స్ ఫేర్ ను తిలకించేందుకు పెద్ద ఎత్తున తల్లిదండ్రులు పాఠశాల కు చేరుకొని తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నలభై యాభై ఏళ్ల క్రితం ఏ జబ్బు వచ్చినా గృహవైద్యమే ఉండేదని అంతకుమించితే ఆయుర్వేద వైద్యం ఉండేదని ఆ రోజుల్లో షుగర్, బీపీ, థైరాయిడ్, క్యాన్సర్ లాంటి జబ్బులు అరుదుగా కనిపించేవని తెలిపారు. నేడు రోగాలు పెరగడానికి వ్యవసాయ విధానం, జీవన విధానాలు మారడమే కారణమని తెలిపారు. ఆరోగ్యం పట్ల అవగాహన పెంచేందుకు ఆరోగ్య ఉద్యమం అవసరం ఉందని భావించి ఇంటింటా ఆరోగ్యం దేశానికి సౌభాగ్యం అనే నినాదంతో గ్రామాలలో ఆరోగ్య అవగాహన కోసం ఉపయోగపడే సైన్స్ ఫేర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వంటిల్లు ఔషధాలయంగా, అమ్మనే డాక్టరుగా ప్రతి ఇల్లు మారాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. దీనిలో భాగంగానే డిసెంబర్ 27 నుంచి నాలుగు రోజులపాటు రోజుకు నాలుగు గ్రామాల్లో ఆరోగ్య సమ్మేళనాలు ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనవరి 5న జరిగే గ్రేట్ అల్యూమిని సమావేశంలో ఆరోగ్యం పై అవగాహన కల్పించేందుకు ప్రకృతి వైద్య నిపుణులు ఖమ్మం జిల్లా నేలకొండపల్లి లో ఏర్పాటు చేసిన ఆశ్రమం ద్వారా గత 25 సంవత్సరాలుగా ఉచిత సేవలు అందిస్తూ ముందుకు వెళ్తున్న డాక్టర్ రామచంద్ర రావు ఉపన్యాసంతో కూడిన సూచనలు, సలహాలు ఇవ్వనున్నట్లు తెలిపారు.



# ఎయిమ్స్ లో స్వరపేటిక క్యాన్సర్ శస్త్ర చికిత్స విజయవంతం

*బీబీనగర్ డిసెంబర్ 21, (ప్రభాతవార్త):*
యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వికాస్ భాటియా నేతృత్వంలో ఓటోరినోలారిన్జాలజీ, తల మెడ శస్త్ర చికిత్స విభాగానికి చెందిన సర్జనుల బృందం డాక్టర్ నమిత్ కాంత్ సింగ్, డాక్టర్ నీము హేగే, డాక్టర్ ఆర్ బాలాజీ లు నల్లగొండ, బీబీనగర్ కు చెందిన ఇద్దరు అధునాతన క్యాన్సర్ తో బాధపడుతున్న రోగులకు లారింజెక్టమీ( స్వరపేటికను పూర్తిగా తొలగించడం) ద్వారా విజయవంతంగా చికిత్స నిర్వహించినట్లు ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వికాస్ భాటియా తెలిపారు. నిరంతరం స్వరం మార్పులు శ్వాస తీసుకోవడంలో మింగడంలో ఇబ్బంది పడుతుండేవారని వారిపై సమగ్రమైన మల్టీడిసిప్లినరీ మూల్యాంకనం తర్వాత వారి మనుగడకు శస్త్ర చికిత్స అవసరమని భావించి, శస్త్ర చికిత్స నిర్వహించినట్లు తెలిపారు. శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించబడ్డాయని, వారు కోరుకుంటున్నారని తెలిపారు. స్వర పేటిక క్యాన్సర్ రావడానికి ముఖ్యంగా పొగాకు వాడకం, ధూమపానం, పొగాకు నవలడం ప్రధాన కారణాలను తెలిపారు. అధికంగా మద్యపానం ప్రమాదాన్ని గణనీయంగా పెంచుతుందని తెలిపారు. బొంగురు పోవడం, వాయిస్ మార్పులు, మింగడంలో ఇబ్బంది, గొంతులో ఏదో ఇరుక్కుపోయిన అనుభూతి, నిరంతరం గొంతు నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, శబ్దంతో కూడిన శ్వాస ఒంటి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. మద్యపానానికి దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రజలు అవలంబించాలని కోరారు. బీబీనగర్ ఎయిమ్స్ లో క్యాన్సర్ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించేందుకు సమగ్రమైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఏదైనా అనుమానాస్పదమైన లక్షణాలు ఉన్న వెంటనే ఆసుపత్రిని సందర్శించి ముందస్తు రోగ నిర్ధారణ ద్వారా ప్రాణాలను కాపాడుకోవాలని కోరారు.



# పాఠశాల అభివృద్ధి కోసం ముందుకు రావడం అభినందనీయం

*రామన్నపేట, డిసెంబర్ 21 (ప్రభాతవార్త)*
ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం దాతలు ముందుకు రావడం అభినందనీయమని మండలంలోని కక్కిరేణి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు హర్షం వ్యక్తం చేశారు. మండలంలోని కక్కిరేణి ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు గ్రామానికి చెందిన ముక్కామల శ్రీనివాస్ తన తండ్రి లింగయ్య జ్ఞాపకార్థం శనివారం పదివేల రూపాయల విలువైన స్కూల్ బ్యాండ్, అలాగే ఆటోమేటిక్ బెల్ ను బహుమతిగా పాఠశాల యాజమాన్యానికి అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న పాఠశాలను అభివృద్ధి చేసుకునేందుకు ఊర్లో చదువుకున్న యువత ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధి కోసం, అలాగే మౌలిక సదుపాయాల కల్పన కోసం పాఠశాల పరిరక్షణ కోసం కృషి చేయాలని కోరారు. అనంతరం పాఠశాలకు సహకరించిన దాతలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజన్ బాబు శ్రీనివాసరావు గ్రామస్తులు పిట్ట రామ్ రెడ్డి సోమనబోయిన వెంకటాద్రి భాషాని స్వామి నరసింహ కన్నెబోయిన యాదయ్య తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా గణిత దినోత్సవం.

*మోత్కూర్ డిసెంబర్ 21 (ప్రభాతవార్త)*
ప్రఖ్యాత గణిత మేధావి గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని శనివారం మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన క్విజ్ ముగ్గుల పోటీ ఉపన్యాస పోటీలు పాటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవిందరాయుడు పాల్గొని మాట్లాడుతూ శ్రీనివాస రామానుజం ను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు చదువు పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ముందుగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గణిత ఉపాధ్యాయులు ధర్మారావు వెంకటయ్య గూడూరు రవీందర్ రెడ్డి జినగల ప్రవీణ్ జయ రవికుమార్ స్వప్నలను శాలువాలతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే శ్రీనివాస్ అంజయ్య లలిత కుమారి మంజుల ఏ వెంకటాచారి కవిత ఆర్ వెంకటాచారి లింగయ్య టి ఉప్పలయ్య వెంకటరమణ శశికుమార్ రేవతి శ్రావ్య తదితరులు పాల్గొన్నారు.






# ఏపీజీవీబీ... ఇక నుంచి తెలంగాణ గ్రామీణ బ్యాంక్

*బీబీనగర్ డిసెంబర్ 21, (ప్రభాతవార్త):*



ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ (ఏపీజీవీబి)కు సంబంధించి తెలంగాణలోని బ్రాంచిలన్ని తెలంగాణ గ్రామీణ బ్యాంకు (టీజీబి)లో విలీనం చేస్తున్నట్లు ఏపీజీవిబి కొండమడుగు బ్రాంచ్ మేనేజర్ కే. రవీంద్ర విలేకరుల సమావేశంలో తెలిపారు. జనవరి 1వ తేదీ నుంచి తెలంగాణలోని ఏపీజీవిబి బ్రాంచిలన్నీ తెలంగాణ గ్రామీణ బ్యాంకు పేరుతోనే సేవాలందించ నున్నట్లు తెలిపారు. ఇందుకోసం బ్యాంకు బోర్డులను తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా మారబోతున్నాయని పేర్కొన్నారు. ఈ నెల 28 తేదీ నుంచి 31 వ తేదీ వరకు తెలంగాణ లో ఎపిజీవీబీ సేవలు నిలిచిపోనున్నాయని అన్నారు. ఏటీఎంలు, ఆన్లైన్ నగదు లావాదేవీలతో పాటు ఇతర బ్యాంకు కార్యకలాపాలు పూర్తిగా స్తంభించనున్నట్లు తెలిపారు. జనవరి 1వ తేదీ నుంచి బ్యాంక్ పాసుపుస్తకాలు ఓచర్లు, డీడీ లు, చెక్కుపుస్తకాలను తెలంగాణ గ్రామీణ బ్యాంక్ పేరుతోనే జారీ చేస్తామని అన్నారు. ఇప్పటివరకు కొన్ని జిల్లాలకు పరిమితమైన ఈ బ్యాంకు బ్రాంచ్ లను తెలంగాణ రాష్ట్ర మంతా విస్తరిస్తామని తెలిపారు.

# ఘనంగా అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం, ఫుడ్ ఫెస్టివల్ వేడుకలు

*రామన్నపేట, డిసెంబర్ 21 (ప్రభాతవార్త)*
మండలంలోని పల్లివాడ ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం అంతర్జాతీయ జ్ఞాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం



పాఠశాల అసెంబ్లీ అనంతరం 10 నిమిషాల పాటు పాఠశాల ఆవరణలో విద్యార్థులు ఉపాధ్యాయులు ధ్యానంలో పాల్గొన్నారు. అలాగే ఫుడ్ ఫెస్టివల్ వేడుకల సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా వారి ఇంటి వద్ద నుండి పలు రకాల బలవర్ధక ఆహార పదార్థాలను తయారు చేసుకొచ్చి పాఠశాలలో ప్రదర్శించారు అనంతరం అందరికీ పనులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ఘశీరాం, రఘురాం రెడ్డి నిర్మల పాల్వంచ హరి కిషన్ జయశ్రీ కృష్ణయ్య భూపాల్ లలిత మధుబాబు తదితరులు పాల్గొన్నారు

# టిఆర్ఎస్ ఎమ్మెల్యేల తీరును ఖండిస్తున్నాం.

*మోత్కూర్ డిసెంబర్ 21 (ప్రభాతవార్త).*
అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై బి ఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఫ్లే కార్డులు పట్టుకొని పోడియంలోకి పోయి నిరసన వ్యక్తం చేసిన తీరుపై యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మందుల సురేష్ తీవ్రంగా నిరసన వ్యక్తం చేశారు శనివారం అయిన మోత్కూర్ లో విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీ స్పీకర్ అని గౌరవ లేకుండా బి ఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రవర్తించిన తీరు తెలంగాణ ప్రజలు ఛీ కొడుతున్నారని ఆయన అన్నారు ఈ సమావేశంలో అన్నపు నరసింహ గుండు శ్రీను పల్లపు సమ్మయ్య కోమటి జనార్ధన్ శేఖరా చారి కాసిం తదితరులు పాల్గొన్నారు

## పిల్లలకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలి

త్రిపురారం.ప్రభాతవార్త.

ఆరోగ్యకరమైన సమాజమే లక్ష్యంగా విద్యార్థులకు పో షక విలువలతో కూడిన సమతుల, బలవంతకమైన పౌష్టికాహారాన్ని అందించాలని మండల విద్యాధికారి రమావత్ రవి నాయక్ అన్నారు. శనివారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో పేరెంట్స్ టీచర్స్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలోని విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో నిర్దిష్టమైన మెనూ ను అమలుపరుస్తూ అందులో భాగంగానే వారానికి మూడు రోజులు గుడ్లు, మరో మూడు రోజులురాగి జావ అందిస్తుందన్నారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణలో ఎ లాంటి పొరపాట్లు జరగకుండా ప్రత్యేకమైన కమిటీలు ఏర్పాటు చేసిందన్నారు. చిన్నారుల ఆరోగ్యకరమైనబంగారు భవిష్యత్తు కొరకు ఉపాధ్యాయులతో



పాటు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించి ఆకుకూరలు,పాలు, పండ్లు, గుడ్లతో పాటు అధిక ప్రోటీన్స్ మాం సకృత్తు లు గల ఆహారాన్ని ఇంటి వద్ద అందించేలా చూడాలన్నారు. సీజనల్ వ్యాధులు నియంత్రణతో పాటు, రక్తహీనత తదితర సమస్యలపై ప్రతి పాఠశాలలో వైద్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు తరచూ పాఠశాలలను సందర్శించి విద్యా బోధనతో పాటు మధ్యాహ్న భోజన పథక నిర్వహణ మెనూను పరిశీలించి తగు సూచనలు చేయాలన్నారు. అనంతరం వివిధ రకాల ఆహార పదార్థాలతో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అనుముల పాండమ్మ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుముల వరమ్మ,ιదిదీళి పర్యవేక్షకులు గోపిశెట్టి మల్లేశ్వరి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

## ఇసుక కు బదులు డస్ట్ వాడకం,క్యూరింగ్ చేయకుండానే మట్టితో కప్పిన వైనం

:మాడుగులపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త

మాడుగులపల్లి మండలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ప్రతిష్టత్మాకంగా,ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చొరవతో, మాడుగులపల్లి, ఇందుగుల మీదుగా పాములపాడు వరకు మండలకేంద్రానికి నిత్యం, వారి వారి అవసరాల నిమిత్తం వచ్చే ప్రజల సౌకర్యార్థం, పెరిగిన ప్రజల అవసరాల దృష్ట్యా, మాడుగులపల్లి నుండి పాములపాడు వరకు చేపడుతున్న రోడ్డు వెడల్పు, రోడ్డు కు, ఇరు వైపులా నిర్మించే,రాపుల నిర్మాణంలో, ఇసుక, సిమెంట్, కంకర లను, మిక్స్ చేసి నిర్మాణం చేయాల్సి న రాపులను, కేవలం డస్ట్, క్వాలిటీ లేని సిమెంట్ కలిపి, కనీసం ఒక్కరోజు కూడా క్యూరింగ్ చేయకుండా, మట్టితో కప్పి మమ అనిపిస్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు.గూణల మధ్యలో వేసే నాన్యత లేని సిమెంట్, ఇసుకకు బదులు డస్ట్ ను, వాడుతూ, కనీసం రెండు రోజులు కూడా క్యూరింగ్ చేయకుండా మరునాడే వేసిన కాంక్రీట్ పై మట్టి పోసి




చదును చేయడాన్ని గ్రామస్తులు ప్రశ్నించగా సమాధానం చెప్పే వారే లేరని గ్రామస్తులు స్థానిక కూలీలపై ఆగ్రహం వ్యక్తం చేశారు, ఇకనైనా సంబంధిత డిపార్ట్మెంట్ ఉన్నత అధికారులు స్పందించాలని, కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని ఇందుగుల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## దేశ ప్రజలకు అమిత్ షా, క్షమాపణలు చెప్పాలి

:మాడుగులపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను ఉద్దేశించి పార్లమెంట్ లో కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా మాట్లాడిన తీరును ప్రశ్నిస్తూ, అమిత్ షానుమంత్రి పదవి నుండి వెంటనే భర్త్ రఫ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొండేటి మల్లయ్య డిమాండ్ చేశారు.భారత రాజ్యాంగాన్ని మోడీ ప్రభుత్వం మారుస్తానని పదే, పదే మాట్లాడం.అమిత్ షా పార్లమెంట్ లో,అంబేద్కర్ గురించి తక్కువ చేసి, అవమానపరిచే విధంగా మాట్లాడారని ,భారత రాజ్యాంగం ద్వారా ఎన్నుకోబడి, రాజ్యాంగా పదవులు అనుభవిస్తూ రాజ్యాధికారాన్ని చేతుల్లో పెట్టుకొని, రాజ్యాంగాన్ని రాసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యొక్క వ్యక్తిత్వం



ను, ఆయన దేశానికి, దళితులకు, పేద, బడుగు బలహీన వర్గాల ప్రజా పక్షాన, దేశానికి చేసిన సేవలను, తక్కువ చేసే విదంగా, మాట్లాడటం బిజెపి ప్రభుత్వనికి, కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా కు,దళితుల పట్ల, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పట్ల, వారి కున్నధి ఏవిధమైన గౌరవమో ఇప్పుడు బయటపడిందని, అమిత్ షా, వెంటనే భేషరతుగా క్షమాపణ చెప్పాలని కోరారు, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ప్రతి కిరాణంలో జోరుగా బెల్టు దందా

: మాడుగులపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త

మండలంలో, 28 గ్రామ పంచాయితీలుండగా ప్రతి గ్రామ పంచాయతీ లో, దాదాపు 5నుంచి 10 బెల్టు షాపులున్నాయని, గ్రామాలలో కనీసం మైనారిటీ కూడా తీరని యువత, బ్రిజర్లు, బీర్లు అని, టైమిమింగ్స్ తో పని లేకుండా అన్ని వేళల అన్ని రకాల మందు, వైన్స్ లలో దొరకనివి కూడా కిరాణం నడిపే ప్రతి షాపు,బెల్ట్ షాపుల అవతార మెత్తి మూడు పువ్వులు, ఆరు కాయళ్ల గా, దందా సాగిస్తుండడంతో గ్రామాలలోని యువత మద్యానికి బానిస అవుతున్నారని, కావున బెల్ట్ శాపుల దందాను ప్రభుత్వం నియంత్రించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని,మందు క్వర్టర్ కు, 30 అదనంగా, బీరుకు, 50 రూపాయలు అదనంగా తీసుకుంటూ ప్రజల జేబులు లూఠీచేస్తున్నారని,రాబోయే రోజులలో, క్రిస్మస్, డిసెంబర్ 31 వేడుకలు, ఆవెంటనే సంక్రాతి పండుగలు ఉండగా బెల్టు షాపులు అంటూ తేడా లేకుండా ప్రతి కిరాణా షాపులలో మద్యం విచ్చలవిడిగా అమ్ముతున్నట్లు వారిని నియంత్రించేందుకు చేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని,(బి జె పి ) భారతీయ జనత పార్టీ మాడుగులపల్లి మండల అధ్యక్షుడు బొమ్మకంటి నర్సింహ అబ్కారీ శాఖ అధికారులను కోరినట్లు తెలిపారు.

## మనం విశ్వాసానికి ఇచ్చే అమూల్య బహుమతి ధ్యానం

రాజాపేట, డిసెంబర్ 21 ప్రభాతవార్త

మనం విశ్వాసానికి ఇచ్చే అమూల్యమైన బహుమతి ధ్యా నమని, ఎలాంటి ఖర్చు లేని ధ్యానంతో అనేక లాభాలు ఉన్నాయని శ్రీ శివ దుర్గ పిరమిడ్ టీచర్లు గౌటే బాలరాజు గొట్టిపాముల వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం మొట్టమొదటి ప్రపంచ ధ్యాన దినోత్స వం సందర్భంగా రాజాపేట లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులకు కొద్దిసేపు ధ్యానం నిర్వహించి లాభాలు ప్రయోజనాలు వివరించారు. నిత్యం ఉదయం గంటసేపు ధ్యానం నిర్వహిస్తే 23 గంటల పాటు ఆరోగ్యంగా ఆనందంగాఉండడమే కాకుండా మెదడు ఎంతో చురుకుగా పనిచేస్తుందని, విద్యార్థులు తప్పకుండా ధ్యానం చేయాలన్నారు

## సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం 18 వ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలి

తుర్కపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త



సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా 18వ వార్షికోత్స వ మహా సభను విజయవంతం చేయా లని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు దాసోజు సత్యనా ాయణ చారి అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో 18 వ వార్షికోత్స వ మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 25వ తేదీ నల్లగొండలో నిర్వహిస్తున్న 18వ వార్షికోత్స వ మహాసభకు మండలంలోని గ్రామీణ వైద్యులందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య, గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి, ప్రధాన కార్యదర్శి దుగ్యాల రవికుమార్, ఉపాధ్యక్షుడు కసిర బోయిన బాలయ్య, కళ్యాణం కృష్ణ, పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి జైశ్రీరామ్ ఫౌండేషన్ సాయం

రాజపేట డిసెంబర్ 21 ప్రభాతవార్త

రాజాపేట గ్రామం లో (బంటుగూడెం) గోళ్లేన బిక్షపతి మృతి చెందగా శనివారం కుటుంబనికి జై శ్రీరాం ఫౌండేషన్ సభ్యులు 5000 ఆర్థిక సహాయం అందజేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.. ఈ కార్యక్రమం లో ఊట్కూర్ అశోక్ గౌడ్, దాచెపల్లి రాజు, చెలమనపల్లి లక్ష్మన్ ,సంగం మధు,దిడ్డి నర్సింలు, సంగం వేణు ,కోయ మధు,గోళ్లేన సురేష్, ఎర్ర చిన్న, గోళ్లేన స్వామి, గోళ్లేన నర్సింలు, గోళ్లేన కిష్టయ్య, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.




## వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### -20వ వార్డు కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి

మిర్యాలగూడ, డిసెంబర్ 21 ప్రభాతవార్త



మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) సహకారంతో 20వ వార్డు రెడ్డికాలనీలో పూర్తిస్థాయిలో సమస్యలను ఎ కృషి చేస్తానని అ వార్డు కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం శ్రీకోదండ రామాలయం పరిసరాల ప్రధాన కూడలిలో ఎమ్మెల్యేసహకారంతో ఏర్పాటు చేసిన వీధి లైట్లను ప్రారంభించి మాట్లాడారు. త్వరగా వార్డులో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేస్తామని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే జరుగుతుందని, విడతలవారీగా ప్రతి అర్హుడికి ఇల్లు వచ్చేలా చేస్తామన్నారు. తాళ్ల వెంకట్‌రెడ్డి,గుంటి జనార్ధన్, సంతోష్, కిషోర్‌రెడ్డి, చిట్ల శ్రీనివాస్, దైద శ్యాంసుందర్‌రెడ్డి, గార్లపాటి దినేష్‌రెడ్డి, వెల్డింగ్ శ్రీనివాస్, కంటమణి రాజశేఖర్, సత్తి, శివకుమార్, మదన్, కుమార్, రవి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి చేయూత

మిర్యాలగూడ, డిసెంబర్ 21 ప్రభాతవార్త

షార్ట్ సర్క్యూట్‌కు గురై ఇల్లు దగ్ధమైన దాసరి సతీష్ కుటుంబానికి మిర్యాలగూడ యువజన సంఘం నాయకులు ఊర రామకృష్ణశనివారం రూ.5వేల అర్థిక సహాయాన్ని అం దజేశారు. పట్టణంలోని గాంధీనగ ర్‌లో నివాసముంటున్న నిరుపేద కు టుంబానికి దాతలుతమవంతు సహా యం చేయాలని ఈ సందర్భంగా అయన కోరారు.



## అంతరాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టును పరిశీలించిన ఐజి

మిర్యాలగూడ, డిసెంబర్ 21 ప్రభాతవార్త



దామరచర్ల మండలం వాడపల్లి వద్ద ఉన్న తెలంగాణ ఏపి సరిహద్దును తెలంగాణ మల్టీజోన్-2 ఐజి సత్యనారాయణ శనివారంప్రత్యేకంగా పరిశీలించారు. ప్రస్తుతం ఖరీఫ్ వరి కోతల సీజన్‌లో భాగంగా ఇతర రాష్ట్రాల నుండి తెలంగాణలోకివస్తున్న ధాన్యాన్ని అడ్డుకునేలా బార్డర్ చెక్‌పోస్టు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్‌తో కలిసి రికార్డులనుతనిఖీ చేసి ఐజీ మాట్లాడుతూ ధాన్యం రాకుండా సిబ్బంది పకడ్బందీగా వ్యవహరించాలని, అదే విధంగా గంజాయి సరఫరాపై ఉక్కుపాదం మోపాలన్నారు. వారి వెంట మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు, మిర్యాలగూడ రూరల్ సిఐ వీరబాబు, ఎస్ఐ హరికృష్ణలున్నారు.

## పెరల్ ఇనిఫినిటీ పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 21 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని పెరల్ ఇనిఫినిటీ పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్దులు క్రిస్మస్ పండుగ వేళ నిర్వహించే సాంప్రదాయ క్రిస్మస్ తాత, మేరీమాత అలంకరణతో అలరించి క్రిస్మస్ సందేశాలు తెలిపారు. అలాగే పాఠశాలలో మాథ్స్ డే కార్యక్రమం నిర్వహించి విద్యార్దుల చేత ప్రత్యేకంగా గణిత ప్రాజెక్ట్‌లు తయారు చేయించారు. పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్య క్రమంలో డిసి.ప్రకాశ్, ప్రిన్సిపాల్ ఎంపి.మురుగన్, గణిత ఉపాధ్యాయులు ఎస్.హరీష్, కృష ్ణకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్దులు పాల్గొన్నారు.

## అపర గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్

*.నూతనకల్.. డిసెంబర్ 21 ప్రభాతవార్త..*

అపర గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ అని మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ అన్నారు. శనివారం పాఠశాలలో ముందస్తు జాతీయ గణిత దినోత్సవ వేడుకలను,బ్లూ కలర్ డే వేడుకలను,అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు గణిత శాస్త్ర సంబంధిత పరికరాలను, సూత్ర నమూనాల ప్రయోగ పాటవాలను తయారుచేసి ప్రదర్శించారు.చిన్నారులు బ్లూ కలర్ డే సందర్భంగా బ్లూ కలర్ లో గల వస్తువులను,పదార్థాలను తయారు చేసి ప్రదర్శించి అలరించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన ఉపన్యాస పోటీలను నిర్వహించారు.యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగాసన కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ వెంకట్ గౌడ్ మాట్లాడుతూ భారతదేశ కీర్తిని ఖండాంతరాలకు వ్యాపింపజేసిన అపర



మేధావి గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ అని అన్నారు. విద్యార్థులు వారిని ఆదర్శంగా తీసుకొని తమ జీవితంలో రాణించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్,బిక్కి రామన్న గౌడ్,మతిన్,యశ్వంత్, రమేష్, సౌమ్య,రాజేశ్వరి, ప్రియాంక,నవ్య,మోనిక,సునీత, పావని,ప్రియాంక,యాస్మీన్,హేమలత విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## మాలిపురం శివారులో భూ సర్వే పరిశీలించిన అదనపు కలెక్టర్

*తిరుమలగిరి డిసెంబర్ 21 ప్రభాతవార్త.*



తిరుమలగిరి మండలంలోని 10వ తిరుమలగిరి, 11వ మాలిపురం దేవాదుల కాల్వ ప్రాజెక్టుకు సంబంధించిన భూ సేకరణను అదనపు కలెక్టర్ పి.రాంబాబు, ఆర్డీఓ ఆర్. వేణు మాధవరావు పరిశీలించారు ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి.హరి ప్రసాద్ ఆర్ఐ వి. సుజిత్ రెడ్డి మరియు సర్వేయర్ అలెన్ జోసెఫ్ పాల్గొన్నారు.

## ప్రపంచ ధ్యాన దినోత్సవం

*ప్రభాతవార్త, సూర్యాపేట*

ప్రపంచ ధ్యాన దినోత్సవం పురస్కరించుకొని జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు అదనపు ఎస్పి అధ్వర్యంలో సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం నందు పోలీసు సిబ్బందితో ధ్యాన కార్యక్రమం శనివారం నిర్వహించడం జరిగింది. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ధ్యాన కేంద్ర శిక్షకులు పోలీసు సిబ్బంది ధ్యానం చేయించడం జరిగింది. ఈ ధ్యాన శిక్షణ కార్యక్రమం నందు 250 మంది సిబ్బంది పాల్గొని ధ్యానం చేశారు. అదనపు ఎస్పి అదనపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ శారీరక దృఢత్వంతో పాటు



మానసిక దృఢత్వం కూడా కలిగి ఉండాలని సిబ్బంది ఒత్తిడిని అధిగమించడానికి వీలైనప్పుడు ధ్యానం యోగా లాంటి కార్యక్రమాలు చేయాలని సూచించారు. తిళి దీళి నరసింహాచారి, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఆర్ఎస్ఐలు ఎస్సైలు, తిళి సిబ్బంది, శీతీ, దీదిశీతీ, షీ టీమ్స్, సూర్యాపేట పట్టణ శిళి సూర్యాపేట రూరల్ శిళి, చివ్వెంలా పిఎస్ పెన్పహాడ్ పిఎస్ సిబ్బంది పాల్గొన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ధ్యాన కేంద్రం శిక్షకులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ సాగర్ జలాలు విడుదల చేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత

*తిరుమలగిరి డిసెంబర్ 21 ప్రభాతవార్త.*



శ్రీరామ్ సాగర్ జలాలు విడుదల చేయాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలుకు శనివారం నాడు. కాంగ్రెస్ నాయకులు కుటుంబం సతీష్ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రైతుల పక్షపాతి శాసనసభ్యులు మందుల సామేలును హైదరాబాద్ లోని వారి నివాసంలో కలిసి రైతులు పడే ఇబ్బందుల గురించి వివరించారు , శ్రీరాం సాగర్ ప్రాజెక్టు నీటి విడుదల కొరకు వినతిపత్రం అందచేశారు. ఆయన వెంట చెరకు వేణు రావు కడారి శ్రీశైలం యాదవ్ మాజీ సర్పంచ్ ఎల్లములయాకన్నా చిలుకల శ్రీశైలం చిత్తలూరి అనిల్ గౌడ్ తదితరులు విషయాన్ని ఎమ్మెల్యే కు విన్నవించారు.

## అమిత్ షాను మంత్రివర్గం నుండి తొలగించాలి

*ప్రభాతవార్త, సూర్యాపేట*



రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన అవమానకరవ్యాఖ్యల బాధాకరమని, తక్షణమే ఆయనను మంత్రివర్గంలో నుండి బర్తరఫ్ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూడాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పై అమిత్ షా అహంకారపూరితమైన ,తిరస్కార స్వరంతో అమిత్ షా మాట్లాడడం తన అహంకారాన్ని రుజువు చేసిందన్నారు. భారతదేశ లౌకిక , ప్రగతిశీల రాజ్యాంగ రూపశిల్పి పైన చూపిన అగౌరవాన్ని, అపహాస్యం చేయడానికి ప్రయత్నించారని విమర్శించారు. ఈ అవమానకరమైన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలనిడిమాండ్ చేశారు. ఈ వ్యాఖ్యలు కేవలం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పైన చేసినవి మాత్రమే కాదని,సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాది మంది అణగారిన వ్యక్తులకు జరిగిన అవమానమన్నారు .తక్షణమే అతన్ని బర్తరఫ్ చేయాలన్నారు. భారత రాజ్యాంగంపై బిజెపి చేస్తున్న దాడికి వ్యతిరేకంగా భారత ప్రజల నుంచి పెరుగుతున్న ప్రతిఘటన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారన్నారు .డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ హిందూత్వ శక్తులచే నిరంతరం దాడికి గురవుతున్న భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన నిశ్చయాత్మక చర్యల నిబంధనల పరిరక్షణ కోసం పోరాడటానికి లక్షలాది మందిని ప్రేరేపించారని చెప్పారు. భారత ప్రజలపై మనువాద భావజాలాన్ని రుద్దేందుకు ఈ శక్తులు అవిశ్రాంతంగా పనిచేస్తున్నాయని చెప్పారు. అమిత్ షా , బిజెపి పార్టీ వారి ఆలోచనలు కులతత్వంతో ఉన్నాయని, రాజ్యాంగం పట్ల నిజమైన గౌరవం లేదని ,ఇది మరోసారి రుజువయిందన్నారు. మతోన్మాదుల నుండి దేశానికి ప్రమాదం పొంచి ఉందని అమిత్ షా విద్వేషాలకు కారకుడని విమర్శించారు. తక్షణమే అమిత్ షా ను బర్తరఫ్ చేయాలని చేసే వరకుసిపిఎంఉద్యమాలను కొనసాగిస్తుందన్నారు.సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కో లిశెట్టి యాదగిరిరావు, పారేపల్లి శేఖర్ రావు, ములకలపల్లి రాములు, నాగారపు పాండు, మట్టి పెల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మందుల సామేల్ చిత్రపటానికి పాలాభిషేకం

*..నూతనకల్.. డిసెంబర్ 21 ప్రభాతవార్త*



మండల కేంద్రంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ చిత్రపటానికి తుంగతుర్తి నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షుడు పొల్వాయి నాగరాజు ఆధ్వర్యంలో శనివారం పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలలో శాసనసభ్యులు మందుల సామేల్ నూతనకల్ మండలంలోని ఎర్ర పహాడ్ తో పాటు ఆయా గ్రామాలలోని భూముల పట్టాలను గురించి మాట్లాడి రైతులకు పట్టాలను ఇప్పించి ప్రభుత్వం ద్వారా లభించే అన్ని పథకాలకు అర్హులను చేయాలని కోరడంతో మండలంలోని రైతులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ శాసనసభ్యులు సామేల్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా,మండల కాంగ్రెస్ నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏపి మాజీ సిఎం వై.ఎస్.జగన్ జన్మదిన వేడుకలు

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 21 ప్రభాతవార్త*



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్‌సిపి జాతీయ అధ్యక్షుడు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు హుజూర్‌నగర్ పట్టణంలోని టౌన్‌హాల్ నందు ఉమ్మడి నల్లగొండ జిల్లా వైఎస్ఆర్‌సిపి అధికార ప్రతినిధి సుతారి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు ధనాపాటి రాధారెడ్డిల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా తయారు చేసిన కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంతోపాటు పేదలకు ఇండ్లు, ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థులకు ఇంజనీరింగ్, మెడిసిన్ వంటి చదువులు ఉచితంగా అందించిన ఘనత వైఎస్.జగన్‌దన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు మెర్గాల నాగిరెడ్డి, కస్తాల కృష్ణయ్య, షేక్ నాగుల్‌మీరా, గంధ వెంకటేష్‌గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర హోంమంత్రి అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేయాలి

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి వెంటనే బర్తరఫ్ చేయాలని దళిత సంఘాలు కాంగ్రెస్ పార్టీ డిమాండ్ వ్యక్తం చేయడం జరిగింది. మున్సిపల్ కేంద్రంలోని శనివారం నేతాజీ చౌరస్తా వద్ద కుక్క కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భారత లవ కుమార్, మాజీ ఎంపీటీసీ కొట్టం కరుణాకర్ రెడ్డి, కొండమడుగు రాజు, బసవయ్య, కొమ్ము లక్ష్మణ్ ,కరగల్ల కుమార్ ,కొండమడుగు ఎల్ల స్వామి, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు నల్ల నాగేష్, కుక్క బిక్షపతి, నరేష్ ,పెద్దల సుధాకర్, జగన్, భాస్కర్, మీసాల గణేష్, లింగస్వామి, వెంకటేష్ ,శీను ,ధనంజయ, బిక్షపతి, వడ్డేపల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

*మద్దిరాల /డిసెంబర్ 21: ప్రభాత వార్త:*



మండల పరిధిలోని రెడ్డిగూడెం గ్రామంలో ఉచిత గర్భకోశ వ్యాధుల శిబిరం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పశువుల రైతులతో మండల పశు వైద్య అధికారిని డాక్టర్ సుస్మిత మాట్లాడుతూ కృత్రిమ గర్భ నిర్ధారణ వలన లాభాలు సీజన్ వ్యాధులు వాటి నివారణ చర్యలు పశు గ్రాస పెంపకం దూడల నటల నివారణ చర్యలు గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో 37 పశువులకు గర్భ నిర్ధారణ చర్యలు50 దూడలకు నట్టల మందును త్రాగించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎర్ర పహాడ్ పశు వైద్య అధికారిశంకర్, గోపాలమిత్రసూపర్వైజర్ శ్రీనివాస్, గోపాలమిత్రులు శ్రావణ్ కుమార్,లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ

తుర్కపల్లి ,డిసెంబర్ 21 (ప్రభాతవార్త

తుర్కపల్లి మండల కేంద్రంలో శివ నర సింహన్ తాంత్రి, డాక్టర్ పి ఎం మనోజ్ తంత్రి, రాచర్ల రమేష్, పెండెం శ్రీనివాస్ గురు స్వాముల ఆధ్వర్యంలో పత్తిపాటి రామారావు 18 వ మహా పడిపూజను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజ, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి పూజ, కలశపూజ, అమ్మవారి పూజ, అనంతరం అయ్యప్ప స్వామికి 18 రకాల అభిషేకాలు, ఆభరణాల ఊరేగింపు ,నిర్వహించి పడిపూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప నామస్మరణతో తుర్కపల్లి ప్రాంతమంతా మారుమోగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్వాములకు, భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు పత్తిపాటి హనుమంతరావు, సీత నరసింహులు, డాక్టర్ ఎస్ రాజు, ఎరుకల అనిల్ గౌడ్, ర్యాకల రాజు, బొట్టు గురుస్వామి, తిప్పారం నాగ,పత్తిపాటి



ఆనంద్,పత్తిపాటి సునీల్,బోడ నవీన్,తిప్పారం బ్రహ్మచారి,పుట్టఆంజనేయులు, క ట్కూరి రాజు,మడిగే వెంకట్ స్వామీ, ఉప్పు పెద్ది రాజు, బోల్లారం రవి, పల్లె నరేష్, శాగర్ల పరమేష్, కుర్రెళ్ల సందీప్,పాముల బాలకృష్ణ,వంగాల ఉదయ్, సుంకి శివ, కొడవక నర్సింహ,లింగాల నరసింహ, రసాల ఐలేష్, బండారి కనకరాజు, వేముల మల్లేష్,ఆదిమూలం రాజేష్, రసాల ఐలేశ్, తునికి సాయి కిరణ్,కార్తిక్, భజన బృందం జగదీష్ సందీప్ సిద్దు పాల్గొన్నారు

## ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

తుర్కపల్లి డిసెంబర్ 21 (ప్రభాతవార్త

శ్రీనివాస రామానుజన్ జయంతి పురస్కరించుకొని తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలోని విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో శనివారం గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా అరుంధతి విద్యాలయాల గ్రూప్ డైరెక్టర్ ప్రతిమ మాట్లాడుతూ గణితం లేనిది జీవితం లేదని జననం నుండి మరణం వరకు ప్రతి అంశం గణితంతో ముడిపడి ఉంటుందని అన్నారు. గణిత ఉపాధ్యాయురాలు రాజేశ్వరి మాట్లాడుతూ విద్యార్థులందరూ గణితం పై పట్టు సాధిస్తే జీవితంలో ఉన్నత శిఖరాలు అవలీలంగా అధిరోహించవచ్చునని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన వివిధ ప్రాజెక్టులు, గణిత చిహ్నాలతో అలంకరించిన వలు ఆకృతులు చూపరులను అలరించాయి. ఈ



కార్యక్రమంలో ప్రిన్సిపల్ వెంకటేశ్వర ప్రసాద్, ఉపాధ్యాయులు సంతోషి, రాధా, శైలజ ,కల్పనా, శిరీష ,లావణ్య జికియ ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## పిల్లలకు పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను ఇవ్వాలి

తుర్కపల్లి, డిసెంబర్ 21 (ప్రభాతవార్త

పిల్లలకు పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను ఇవ్వాలని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పేరెంట్స్, టీచర్స్ మీటింగ్లో భాగంగా తెలంగాణ ఆహార దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తెలంగాణ సాంస్కృతిని ప్రతిబింబించేలా వివిధ రకాల వంటలను తయారు చేసుకొని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లలందరూ ఆరోగ్యంగా పెరగాలంటే పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను ఇవ్వాలని అన్నారు .ఆహార దినోత్సవ ప్రదర్శనలో భాగస్వాములైన తల్లిదండ్రులను ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్య



క్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఆకుల విజయలక్ష్మి, ప్రధానోపాధ్యాయురాలు జెన్నెపల్లి అరుణ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు

## కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలి

ఆలేరు డిసెంబర్ 21 (ప్రభాతవార్త

నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అహంకారంతో మాట్లాడిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని ఆలేరు మండల ఎన్ఎస్ఐ అధ్యక్షులు గంధ మల్ల నవీన్ కుమార్, పట్టణ అధ్యక్షులు ఊత పవన్ అన్నారు. శనివారం ఆలేరు పట్టణ కేంద్రంలో అమిత్ షా అహంకారంతో మాట్లాడిన వ్యాఖ్యలపై నిరసిస్తూ దిష్టిబొమ్మ దగ్ధం చేసే కార్యక్రమంలో వారు పాల్గొని ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అందే అఖిల్, కాసుల



భాస్కర్, బరిగె శ్రీనివాస్, బుగ్గ నవీన్,సిరిగిరి సారయ్య, పర్వ నరేష్,సంఘీ రంజిత్,గంధ మల్ల అశోక్, మహేష్,భానుప్రసాద్,భార్గవ్, రాజేష్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## అమిత్‌షాపై చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల డిమాండ్

నార్కట్‌పల్లి, డిసెంబర్ 21 (ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత డా॥బి.ఆర్.అంబేద్కర్‌పై అవమానకర వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాపై వెంటనే చర్యలు తీసుకోవాలని సామాజిక ప్రజాసంఘాల నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డుపై ప్రజా సంగాల నాయకులు, కార్యకర్తలు అంబేద్కర్ చిత్రపటాలు పట్టుకుని నిరసన చేపట్టారు.ర.క, వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు చెరుకు పెద్దులు, మాజి వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి మాట్లాడుతూ అంబేద్కర్ పై అమిత్‌షా అహంకారాన్ని తేటతెల్లం చేస్తున్నాయని అన్నారు.దీనికి బాధ్యత వహిస్తూఅమి ఇత్‌షా వెంటనే రాజీనామా చేసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.మతోన్మాదుల నుంచి దేశానికి ప్రమాదం పొంచి ఉందని, విద్వేషపూరితమైన మాటలతో రెచ్చగొట్టి దేశంలో గొడవలు సృష్టించడానికి అమిత్‌షా కారకుడు అవుతాడని విమర్శంచారు.వెంటనే ఆయనను మంత్రి పదవినుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటి సభ్యులు దండు రవి, ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, సిఐటియు మండల కార్యదర్శి బొల్లెద్దు సైదులు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి దండు నాగరాజు, అర్థం శ్రీనివాస్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మాలధారణ దీక్షలు ఐక్యతను పెంపొందిస్తాయి

నార్కట్‌పల్లి, డిసెంబర్ 21 (ప్రభాతవార్త

కఠినమైన నియమ నిష్టలతో పాటించే మాలధారణ దీక్షలు జీవితంలో క్రమశిక్షణతో పాటు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని నల్లగొండ జిల్లా భారతీయ జనతాపార్టీ అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి అన్నారు. మండలంలోని అమ్మనబోలు గ్రామంలో ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహాపడిపూజా కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత, ఐక్యత ఏర్పడతాయని, ఇవి సమాజానికి ఎంతో హితోధికమైనవని ఆయన అన్నారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు, స్వాములు తదితరులు పాల్గొన్నారు.






## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు పాము కుంట విద్యార్థినిలు ఎంపిక

రాజాపేట, డిసెంబర్ 21 (ప్రభాతవార్త.





ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా సీఎం కప్ 2024 పోటీలలో 18 సంవత్సరాల లోపు వాలీబాల్ పోటీలలో పాముకుంట ఉన్నత పాఠశాల విద్యార్థులు రెడ్డిబోయిన సాహితి, గోదుగు మనూష రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. శనివారం ఎంఈఓ చందా రమేష్ విలేకరులకు వివరాలు చెప్పారు. వీరిద్దరూ భువనగిరి లో జరిగిన పోటీలలో రాజపేట మండలం తరపున పాల్గొని రాష్ట్ర స్థాయి ఆడటానికి జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. ఈ నెల 23 నుండి జరిగే ఆటలలో రాష్ట్ర స్థాయి లో ఆడటానికి ఎంపిక అయిన వీరిద్దరిని మండల విద్యాధికారి చందా రమేష్ , ఎస్. జీ. ఫ్. మండల సెక్రటరీ పి. మధు వ్యాయామ ఉపాధ్యాయురాలు ఎ. ప్రభ, ఉపాధ్యాయులు అభినందించారు.

## శ్రీ వెంకటేశ్వర ఆలయంలో వైభవోపేతంగా కొనసాగుతున్న ధనుర్మాస ఉత్సవాలు..

రాజాపేట, డిసెంబరు 21 (ప్రభాతవార్త.

రాజపేట మండలం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయానికి అతి చేరువలోనున్న రఘునాథపురంలోవేంచేసియున్న కలియుగ ప్రత్యక్ష దైవం కోరిన కోరికలు తీర్చే అతి మహిమాన్వితమైన



శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆరవరోజు శనివారం పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ అర్చకులు సౌమిత్రి రఘునాథచార్యులు ప్రభాత వేళ తిరుప్పావై సేవా కాలం శ్రీ గోదాదేవి అమ్మవారి వ్రత పర్వ మార్గాలి పశురాల పఠనం శ్రీ గోదా రంగనాథ స్వామి వారికి అష్టోత్తర శతనామార్చనలు ప్రత్యేక పూజలు వైష్ణవ సాంప్రదాయరీతిలో ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి తిరుప్పావై సేవా కాలం కార్యక్రమం మహిళల మంగళ హారతులతో భక్తుల గోవింద నామస్మరణతో భజనలతో పాశురాల పఠనం చేస్తూ శ్రీ స్వామివారికి అమ్మవార్లకు మంగళ హారతులతో మంగళ నీరాజనాలు పాడుతూ తులసి దళాలను సమర్పణ చేశారు ధనుర్మాస వైభవాన్ని తిరుప్పావై ఆరవ పాశుర విశిష్టతను ఆలయ అర్చకులు భక్తులకు ఈ విధంగా వివరించారు, రఘునాథపురం తో పాటు చిన్న గౌరాయపల్లి సాది వెళ్లి గౌరాయపల్లి గ్రామాల మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామివారి అమ్మవారి సేవలో తరించారు.

## నిరుపేదలకు అన్నదానం

నార్కట్‌పల్లి, డిసెంబర్ 21 (ప్రభాతవార్త

ప్రతిరోజు నిరుపేదలకు, అభాగ్యులకు దాతల సహకారంతో నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో అన్నదానం నిర్వహిస్తున్న మన స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా పట్టణ కేంద్రంలోని మంద పరశురాం భాగ్యలక్ష్మి దంపతులు



తమ కూతురు పుట్టినరోజు సందర్భంగా 100 మంది నిరుపేదలకు, నిస్సహాయులకు బాటసారులకు అన్నదానం చేశారు.కార్యక్రమంలో గ్రామపంచాయితీ సెక్రటరీ సుభానుద్దీన్, బిల్ కలెక్టర్ నిర్మల, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.ప్రతి ఒక్కరూ తమ తమ జీవితంలో ముఖ్యమైన రోజులలో నిరుపేదలకు అన్నదానం చేసి అందరి ఆశీస్సులను అందుకోవాలని సంస్థ నిర్వాహకులు దైద నాగరాజు కోరారు.

# ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలు పేదలకు అందాలి

**- ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు**

*మేళ్లచెరువు డిసెంబర్ 21 ప్రభాతవార్త*

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండల సర్వసభ్య సమావేశం, మండల స్థాయి అధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ, మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలన్నీ నిరుపేద కుటుంబాలకు అందే విధంగా అధికారులంతా శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఉపాధి హామీ ఏపివో కన్నెకంటి శైలజ మాట్లాడుతూ మండలంలో 11,445 జాబ్ కార్డులు ఉన్నాయని, 10,373 మంది కూలీలకు ఉపాధి హామీ పని కల్పించామని, రూ.3 కోట్ల 73 లక్షలు కూలీలకు చెల్లించామని అన్నారు. మండలంనకు పూర్తి స్థాయి రాయితీలో 15 పశువులకు పాకలు,10 నీటి కుంటలు మంజూరయ్యాయని అన్నారు. అన్ని గ్రామ పంచాయతీల్లో 14 నర్సరీలు ఏర్పాటు చేశామని, 1 లక్ష 14వేల 89 మొక్కలు పెంచాలని తెలిపారు. పంచాయితీరాజ్ ఏఈ చింతలచెరువు గోపి మాట్లాడుతూ గ్రామాల పురవీధుల సిసి రోడ్లకు, మురికి కాలువల నిర్మాణమునకు రూ.78 లక్షలు ఉపాధి హామీ ని ధులు మంజూరయ్యాయని, ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో యోగా షెడ్ నిర్మాణమునకు రూ.5 లక్షలు, రేవూరు ప్రభుత్వ పాఠశాలలో టాయ్‌లెట్స్ నిర్మించేందుకు రూ.2 లక్షలు మంజూరయ్యాయని అన్నారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ చలికంటి నరేష్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలకు రూ.60లక్షల 90 వేల నిధులతో24 బోర్లు, మోటార్లు,



పైపులైన్లు పనులు జరుగుతున్నాయని, 17 పనులు పూర్తయ్యాయని, ఇంకా 7 ప్రోగ్రెస్‌లో ఉన్నాయని వివరించారు. ఏపిఎం రామిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళ సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు రూ.19 కోట్ల 50 లక్షలు, శ్రీనిధి ద్వారా రూ.3 కోట్ల 15 లక్షలు రుణాలు ఇచ్చామని వివరించారు. రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ హసావత్ సుశీల మాట్లాడుతూ మండలంలో 11,707 రేషన్ కార్డులకు 2,104 క్వింటాల్ ఉచిత రేషన్ బియ్యంను అందజేస్తున్నామని తెలిపారు. వ్యవసాయశాఖ అధికారి జాకోత్ పద్మ, వైద్యశాఖ అధికారి డాక్టర్ సీతామహాలక్ష్మి, మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి, ఎంపివో మహ్మద్ అ బ్దుల్ ఫరీద్, మండల విద్యుత్ అధికారి రచ్చ వెంకటేశ్వరరెడ్డి, ఐసిడిఎస్ దేవిశెట్టి రమణ, పశువైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరెడ్డి, వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురిం చి తమ తమ ప్రగతి నివేదికలు చదివి వివరించారు. ఈ సమావేశంలో మహ్మద్ అబ్దుల్ సుభానీ, గోపిశెట్టి చంద్రకళ, షేక్ అబ్దుల్ రహమాన్, దారావత్ చక్రవర్తి, వడ్రానపు ఈశ్వరమ్మతోపాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా తులసీ దళాలతో అర్చనలు, అభిషేకములు కుంకుమార్చనలు

*మేళ్లచెరువు డిసెంబర్ 21 ప్రభాతవార్త*

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా తులసీ దళాలతో అర్చనలు, అభిషేకములు,6వ పాశుర పఠనములు, పారాయణములు, సహస్రనామ అర్చనలు, పంచామృత అభిషేకములు, హారతులు, అమ్మవార్లకు అష్టోత్తర శతనామ కుంకుమార్చనలు, దైవనామ స్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. స్థానిక శ్రీరామమందిరంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, రేవూరులో వేంచేసియున్న శ్రీరుక్మిణి, సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో, కం దిబండలో వేంచేసియున్న శ్రీభూనీళ సమేత శ్రీచెన్నకేశవస్వామి ఆలయంలో, ప్రియా నగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో, శ్రీవేణుగోపాలస్వామి ఆ లయంలో ధనుర్మాస



ఉత్సవములు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కార్యనిర్వహణ అధికారులు గుజ్జుల కొండారెడ్డి, నాగెండ్ల శంభిరెడ్డి, ఆలయా ల అర్చకులు నరగిరినాధుని రంగభట్టరాచారు ్యలు, తరుణ్‌దత్, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, వేదాంతం వరప్రసాదాచార్యులు, తిరునగరు వెంకట కేశవాచార్యులు, శ్రీనివాసాచార్యులు, లక్ష్మినర్సింహాచారు ్యలు, జోష్యుల శ్రీరామచంద్రమూర్తి, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, బొర్రా రాజగోపాలంతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ కోదండ రామాలయంలో కొనసాగుతున్న ధనుర్మాస మహోత్సవాలు

*నేరేడుచర్ల డిసెంబర్ 21 ప్రభాతవార్త*

నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో ధనుర్మాస మహోత్సవాల్లో భాగంగా ఆరవ రోజు శనివారం అత్యంత సాంప్రదాయ సిద్ధంగా కన్నుల పండువగపూజా కార్యక్రమాలు నిర్వహించారు, ఆలయ పూజారులు మొలుగు శ్రీనివాసచార్యులు, ఉపేంద్ర శర్మ, వెంకటరమణ శర్మల ఆధ్వర్యంలో ప్రత్యేక అష్టోత్తరాలు, పూలు తులసి దళాలతో పూజలు చేశారు, మహిళలు గోదాదేవి రచించిన తిరుప్పావై ని అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రవచనం చేశారు, ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి విజయలక్ష్మి దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు రాచకొండ నాగ మాధవరావు, పులిజాల వెంకటరమణా రావు, మురారి శెట్టి రమేష్, ఉప్పల కృపాకర్, ప్రముఖ వ్యాపారవేత్తలు గొర్ల శీను, యర్రంశెట్టి సత్యనారాయ ణ,సైదాచారి, చిలుమల మల్లారెడ్డి, తాటికొండ శ్రీనివాస్ రెడ్డి, రాచకొండ భారతమ్మ, రాచకొండ స్వర్ణలత, గొర్ల పద్మ, నిమ్మగడ్డ అన్నపూర్ణ, పార్వతి తదితరులు పాల్గొన్నారు



## ప్రభుత్వపాఠశాలలోఆహారోత్సవం

*నేరేడుచర్ల డిసెంబర్ 21 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం దిర్శించర్ల, శాంతినగర్, రామాపురం ప్రాథమిక పాఠశాల లో శనివారం తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశంలో ఆహారోత్సవాన్ని నిర్వహించారు,ఈ సందర్భంగా తల్లిదండ్రులు ప్రధానోపాధ్యాయులు మామిళ్ల శ్రీనివాస్ రెడ్డి, అనంతరెడ్డి, ఉపాధ్యాయులు నాగవాణి స్వాతి మజీద్ బేగం, శిరీషలు రకరకాల వంటకాలు పిండి వంటకాలు పండ్లు కూరగాయలు డ్రై ఫ్రూట్స్ ,నట్స్ తీసుకొచ్చి ప్రదర్శించి పోషకాలు విలువలను ఏ పదార్థాల్లో ఏ పోషకాలు ఉన్నాయో తెలిపారు. అనంతరం మండల విద్యాధికారి పి.సత్యనారాయణ రెడ్డి, నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టుమదులు మాట్లాడుతూ పిల్లలు దుకాణాలలో లభించే చాక్లెట్లు బిస్కెట్లు, కురుకూరేల్ , డబల్ రోటీ వివిధ రకాలైన వస్తువులకు బదులుగా పల్లిపట్టి , నువ్వుల ఉండలు, నువ్వుల లడ్డూలు, రాగి లడ్డూలు, డ్రై ఫ్రూట్స్, పండ్లు , గుడ్లు చాపలు, ఆకుకూరలు, కూరగాయలు విరివి గా తింటే విద్యార్థుల పెరు గుద‌లకు చక్కగా ఉప యో గపడతాయని పేర్కొన్నారు, విద్యా ర్థులకు పోషక విలువలు తెలిపే విధంగా ఆహారోత్సవం నిర్వపి ాంచిన తల్లిదండ్రులను ప్రధా నోపాధ్యాయులను ఉపాధ్యాయులను అభినందించారు . ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శ్రీదేవి శ్రీనివాసరావు చల్లా ప్రభాకర్ రెడ్డి శ్రీనివాస్ నాగవాణి స్వాతి సంధ్య రాములుగ అంజయ్య తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

*హుజూర్ నగర్ రూరల్,డిసెంబరు 21, ప్రభాతవార్త:*

ఆపద సమయంలో అత్యవసరంగా అప్పులు చేసి వైద్యం చేయించుకున్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ కొండంత అండగా నిలుస్తుందిని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్ కుమార్ దేశ్ ముఖ్ అన్నారు. మండలంలోని బూరుగడ్డ గ్రామానికి చెందిన ఇరుగు నవీన్ కు ఇటీవల యాక్సిడెంట్ అయ్యింది . చికిత్స పొందుతూ ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చొరవతో సి ఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ15,000 చెక్కును శనివారం బాధితునికి అందజేశారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ ప్రైవేటు వైద్యశాలలో వైద్యం చేయించుకున్న లబ్ధిదారులు ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు యరగాని భిక్షం,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

*మేళ్లచెరువు డిసెంబర్ 21 ప్రభాతవార్త*



స్థానిక ఐడియల్ పాఠశాలలో శనివారం జాతీయ గణిత దినోత్సవ కార్య్ర కమాలను ఘనంగా నిర్వ‌హించారు. శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి పూలమాలలువేసి నివా ళులరి ్పంచి రామానుజన్ జయంతి కార్యక్ర మాల సందర్భంగా కేక్ కట్ చేశారు. గణిత ఉపాధ్యాయులను పూలమాలలతో, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో సముద్రాల రమణకుమార్, రాజ్యలక్ష్మి, రామకృష్ణ, అనూష, కళ్యాణితోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లక్ష డప్పు కళాకారుల కవాత్ ను విజయవంతం చేయండి

*నేరేడుచర్ల డిసెంబర్ 21 ప్రభాతవార్త*



నేరేడుచర్ల లో జనవరి 27న నిర్వహించ తలపెట్టిన 1000 గొంతులు లక్ష డప్పుల కళాకారుల కవాతును విజయవంతం చేయాలని మాదిగ కళాకారుల కవాత్ ఇంచార్జ్ కోట వీరన్న కోరారు, శనివారం నేరేడుచర్లలో ఇంజమూరి మల్లయ్య అధ్యక్షత నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ బహిరంగ సభ జయప్రదం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో ఎడవల్లి చంద్రయ్య యడవల్లి అరుణ్ వడ్లమూడి ఉపేందర్ మంద కాంతయ్య మాదిగ ఇంజమూరి రాజేష్ మాతంగి వెంకటేశ్వర్లు దూరపల్లి వెంకటేశ్వర్లు నందిగాం సైదులు కొత్తపెల్లి బాబు ఉమ్మడి మండల కమిటీ అధ్యక్షులు దూరపల్లి వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు వడ్లమూడి ఉపేంద్ర అధికార ప్రతినిధి యడవల్లి అరుణ్ కార్యదర్శి నందిగం సైదులు కోశాధికారి మాతంగి వెంకటేశ్వర్లు . కార్యవర్గ సభ్యులు ఒగ్గు సైదులు మంద నాగయ్య మాతంగి విజయ్ పోతుగంటి మధు ఇంజమూరి పున్నయ్య మహిళ కమిటీ. అధ్యక్షురాలు రాపోలు గంగ ఉపాధ్యక్షురాలు నన్నెపంగ సంధ్య కార్యదర్శి నన్నెపంగా రమణ అధికార ప్రతినిధి కోట వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు

## జిల్లా వైజ్ఞానిక ప్రద్రర్శనలో ద్వితీయ స్థానం సాధించిన దిర్శించర్ల విద్యార్థులు

*నేరేడుచర్ల డిసెంబర్ 21 ప్రభాతవార్త*

కోదాడ లో నిర్వహించిన జిల్లా స్థాయి వైజ్ఞానిక సదస్సులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దిర్శించర్ల విద్యార్థులు ఫిజికల్ సైన్స్ లో ప్రదర్శించిన కార్బన్డయాక్సైడ్ ప్యూరిఫికేషన్ ప్రయోగానికి జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించగా జిల్లా విద్యాశాఖ అధికారి ఏ అశోక్ చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి సత్యనారాయణ రెడ్డి అందుకున్నారు ఈ ప్రయోగం ప్రదర్శించినఎస్ కెజహీర్ పి సంజయ్ గైడ్ ఉపాధ్యాయురాలుజి శ్రీదేవిలనుపాఠశాలప్రధానోపాధ్యాయులు పుట్లూరి సత్యనారాయణ రెడ్డి ఉపాధ్యాయులు వి శ్రీనివాసరావు జె శ్రీనివాస్ సిహెచ్ ప్రభాకర్ రెడ్డి ఏ అశోక్ కుమార్ విజయ్ కుమార్ బి శ్రీనివాస్ బి వెంకటకృష్ణ రాములు ఇందిర విద్యార్థులను గైడ్ టీచర్ ను అభినందించారు



## అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తులకు అన్నదానం

*చౌటుప్పల్, డిసెంబర్, 21 ప్రభాతవార్త*

చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం కోగంటి సూర్యచంద్–సుష్మ దంపతులు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కాంశెట్టి భాస్కర్‌గుప్తా గురుస్వామి, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, తూర్పాటి శంకర్, చింతల సాయిలు, ఉప్పు ఆంజనేయులు, డా॥సుమన్ కల్యాణ్, సుక్క సుదర్శన్, తిరందాసు జగన్నాథం, కుంటల శశికాంత్, పెద్దగోని రమేష్‌గౌడ్, గుత్తికొండ సుదీర్, బొడ్డు శ్రీను, కదారి నర్సింహా,



కాంశెట్టి మణి, గోశిక రాజేందర్, బోరెం రాజశేఖర్‌రెడ్డి, బొడ్డు రాజేందర్‌రెడ్డి, మాదని సంపత్, శ్రీను, నరసింహా, అనిల్‌కుమార్, తూర్పాటి వెంకటేశం, బోరెం దయాకర్‌రెడ్డి, పందుల రాజేష్‌గౌడ్, స్వామి, కొండూరు సత్తయ్య, ఎరుకలి శ్రీకాంత్ తదితరులున్నారు.

## ట్రినిటీ పాఠశాలలో ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు

*చౌటుప్పల్, డిసెంబర్ 21 ప్రభాతవార్త*

గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని ట్రినిటీ విద్యా సంస్థలల్లో శనివారం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏటా నిర్వహించే విధంగా ఈ ఏడాది సైతం గణితము, భౌతిక శాస్త్రం, మనోవిజ్ఞాన శాస్త్రంల యందు రామానుజన్ అప్టిట్యూడ్ పరీక్షలను నిర్వహించారు. ఈ వేడుకలను మండల విద్యాధికారి గురువారావు ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. అదే విధంగా ప్రపంచ ధ్యాన దినోత్సవ సందర్భంగా ట్రినిటీ పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు ట్రినిటీ విద్యా సంస్థల్లో ఏర్పాటు చేసిన జ్ఞాన సదస్సులో ఎంఇఓ గురువారావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ధ్యాన ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి ఒక్కరు ధ్యానంను అలవాటు



చేసుకోవాలన్నారు. ధ్యానం చేయడం వల్ల ఏకాగ్రత పెరిగి ఎంచుకున్న లక్ష్యంను సాధించే విధంగా ముందుకు సాగడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో పాఠశాల ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల, విద్యా సంస్థల చైర్మన్ కెవిబి.కృష్ణారావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ధ్యాన దినోత్సవ వేడుకలు

*చౌటుప్పల్, డిసెంబర్ 21 ప్రభాతవార్త*

దినచర్యలో భాగంగానే ప్రతి ఒక్కరు ధ్యానాన్ని అలవాటు చేసుకోవాలని యోగా సాధకులు చినుకని యువరాజు అన్నారు. మండలంలోని పంతంగి గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల, ప్రాధమిక పాఠశాలల్లో అంతర్జాతీయ ద్యాన దినోత్సవంలో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులతో వ్యాయమ సాధన చేయించారు. ధ్యానం ద్వారా మానసిక స్పష్టత, ఒత్తిడి తగ్గింపు, ఉద్రేకత తదితరాలు అదుపులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాద్యాయులు, అధ్యాపకులు తదితరులున్నారు. అదే విధంగా మల్లికార్జున పాఠశాలలో అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం, జాతీయ గణిత దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో పాఠశాల కరస్పాండెంట్ మారెపల్లి మల్లారెడ్డి, అధ్యాపకులు తదితరులు



పాల్గొన్నారు. అదే విధంగా చందన స్కూల్‌లో శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో పాఠశాల ప్రిన్సిపల్ అవ్వారు రామేశ్వరీ, ఉపాధ్యాయులు కె.స్వప్న, పద్మ, గీత, రేణుక, స్వప్న, అర్చన, జగదీశ్వరీ, కవిత, రమ, దీప, శ్రీలత, లావణ్య, రవికుమార్ తదితరులున్నారు.

## కేంద్ర మంత్రివర్గం నుంచి అమీత్‌షాను భర్తరఫ్ చేయాలి

*చౌటుప్పల్, డిసెంబర్ 21 ప్రభాతవార్త*

భారత రాజ్యాంగ నిర్మాణ బిఆర్.అంబేద్కర్‌పై పార్లమెంట్‌లో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖా మంత్రి అమీత్‌షాను వెంటనే పదవి నుంచి బర్తరఫ్ చేయాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రివర్గం నుంచి షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి స్థానిక ఆర్టీసి బస్టాండ్ ముందు జాతీయ రహదారిపై షా దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కంచరకుంట్ల రాంరెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు ఊదరి నర్సింహా, ఊదరి శ్రీనివాస్, బోయ దేవేందర్, సుర్వి నర్సింహా, బొడిగె బాలక్రిష్ణ, ఎరీం, రమేష్‌గౌడ్, ఊదరి వెంకటేష్ మహాజన్, చింతల సాయిలు, బక్క శ్రీనాథ్, రాచకొండ భార్గవ్, ఆవుల ఏసుదాసు, చెరుకు లింగస్వామి, వీరమల్ల సత్తయ్య, బుచ్చిరెడ్డి, లింగస్వామి, శేఖర్, ఎజాజ్, దాసరి గణేష్ తదితరులున్నారు. అదే విధంగా పార్లమెంట్‌లో అంబేద్కర్‌ను కించ పరిచేలా



మాట్లాడిన అమీత్‌షాను వెంటనే భర్తరఫ్ చేయాలని, ఆయన వ్యాఖ్యలను నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయ రామచంద్రం, ఊదరి వెంకటేష్ మహాజన్, బోయ లింగస్వామి, ఊదరి నర్సింహా, కట్టెల లింగస్వామి, ఆరుటల లింగస్వామి, కాకి సుందర్, ఊదరి శ్యామ్, ఎర్ర శంకర్, ఊదరి శ్రీనివాస్, పుర్రు యాదయ్య, పాపగళ్ల లింగస్వామి, శంకరయ్య, గ్యార సుధాకర్, మీసాల మల్లయ్య, సరిపల్లి మారయ్య తదితరులున్నారు.

## చౌటుప్పల్ వార్త

## అయ్యప్ప స్వామి సన్నాదానంలో భక్తులకు అన్నదానం

*చౌటుప్పల్, డిసెంబర్ 21 ప్రభాతవార్త*

చౌటుప్పల్‌లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప దీక్ష మాల ధారణ స్వాములకు నిత్య అన్నదానంలో భాగంగా శనివారం రజిని–మనిదీప్‌గౌడ్‌ల కుమారెత మహాలక్ష్మీలు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. దీక్ష సన్నిదానంలో ప్రత్యేక పూజల అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నదాన నిర్వాహకులు తోర్పునూరి నర్సింహా, సన్నిదాన గురుస్వాములు చెరుకు అశోక్‌గౌడ్, చెవగోని మహేష్‌గౌడ్, ఐతరాజు శ్రీనివాస్, సవ్వోజు మల్లేశం, కళ్లెం నాగరాజు, బత్తుల మల్లేశం, పోల్దాస్ రాజు, మారగోని గణేష్, పాశం భరత్, పబ్బు శ్రీకాంత్, మలిగె రవి, పొల్దాదాస్ రాజు, ఉష్కాగుల శ్రీశైలం, దేశగోని రాజు, మేకల అనిల్, మీసాల శ్రీకాంత్, చెరుకు రాకేష్, మార్గం శేఖర్, మోహన్ కృష్ణ, మాదగోని స్వామి, అందోజు సన్నిద్‌చారి, హర్ష, మణికంఠ తదితరులున్నారు.

## మైనార్టీ పాఠశాలలో దివీస్ ఉచిత మెగా వైద్య శిబిరం

*చౌటుప్పల్, డిసెంబర్ 21 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలం అ ంకిరెడ్డిగూడెం గ్రామంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో దివీస్ యా జమాన్యం సౌజన్యంతో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని 380 మంది విద్యార్థులకు ఉచితంగా వైద్య పరీక్షలను నిర్వహించి మందులను అందజేశారు. ఈ కార్యర్కమంలో డా॥జయంత్, జిల్లా రీజినల్ కో–ఆర్డినేటర్ శ్రీలత, ప్రిన్సిపల్ బాలక్రిష్ణ, ఉపాధ్యాయులు దివీస్ అధికారులు ఎస్.సాయికృష్ణ, వి.వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైన చిన్నకొండూరు విద్యార్థులు

*చౌటుప్పల్, డిసెంబర్ 21 ప్రభాతవార్త*



చౌటుప్పల్‌మండలం చిన్న కొండూరు గ్రామ జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఎం.ప్రగీతఅండర్–14 విభాగంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.యాదగిరిరెడ్డి తెలిపారు. శనివారం పాఠశాలలో జరిగిన త్రప్యేక కార్యక్రమంలో క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. పాఠశాలకు చెందిన చెక్క శివానీ, బి.మహాలక్ష్మీలు జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధింవచి ఈ నెల 27న నుంచి జనవరి 2 వరకు హకీంపేటలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనపట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయమ ఉపాధ్యాయులు ఉజ్జిని కవిత, ఉపాధ్యాయులు

## జన సైనికుడి కుటుంబానికి రూ.5 లక్షల బీమా చెక్కు అందజేత

*సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్, 21 ప్రభాతవార్త*

పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్త, వీర మహిళా కార్యకర్తలకు జనసేన అండగా ఉంటుందని జనసేన పార్టీ మండల అధ్యక్షులు పర్నె శివారెడ్డి అన్నారు. పార్టీ క్రియాశీలక సభ్యత్వం తీసుకుని నారాయణపురంకు చెందిన గంగాపురం వెంకటేశం కొంత కాలం క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఆ కుటుంబానికి బీమా పథకం నుంచి మంజూరు అయిన రూ.5 లక్షల చెక్కును ఆయన పార్టీ తెలంగాణ ఇంచార్జీ నేమూరి శంకర్‌గౌడ్‌తో కలిసి ఆయన అందజేశారు. ఈ కార్యరమకంలో రాష్ట్ర నాయకులు ప్రేమ్‌కుమార్, రాధ రాజలింగం, కావ్య, రవీందర్‌రెడ్డి, తోర్పునూరి లింగస్వామి, మెగావత్ రాజు నాయక్ తదితరులున్నారు.

## సిపిఐ శాతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి

*సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్, 21 ప్రభాతవార్త*

భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని డిసెంబర్ 30న నల్లగొండ ఎన్జీ కళాశాలలో నిర్వహించే ఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా నాయకులు బచ్చనగోని గాలయ్య కోరారు. ఈ మేరకు నారాయణపురంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో శనివారం ఉత్సవాల వాల్ పోస్టర్లు, కరపత్రాలను ఆవిస్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నాటి నుంచి నేటి వరకు వందేళ్లల్లో అనేక పోరాటాలు నిర్వహించిన ఘనత సిపిఐకే దక్కిందన్నారు. బహిరంగ సభకు జాతీయ, రాష్ట్ర స్థాయి న్యాయకులు హాజరౌతున్నారని, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె.శ్రీనివాస్, సంజీవ, పెద్ద సంఖ్యలో సిపిఐ నాయకులు తదితరులున్నారు.



# అయ్యప్ప స్వామి దేవాలయంలో పంబా ఆరట్టు మహోత్సవం పట్టు వస్త్రాలు సమర్పించిన జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు

*భువనగిరి రూరల్ డిసెంబర్ 21 ప్రభాతవార్త :*

పట్టణ పరిధిలోని హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిదులుగా విచ్చేసిన కలెక్టర్ హనుమంతరావు, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించగా వ్యవస్థాపక చైర్మన్ అయిత రాములు,అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ శ్రీ సి. వెంకటేష్ శర్మ గురు స్వామి, ప్రధాన తాంత్రి వర్యులు, నరేంద్ర శర్మ లు పాల్గొని ఘనంగా పంబా ఆరట్టు మహోత్సవం నిర్వహించారు.శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహంతో హనుమాన్ వాడ లక్ష్మీనారాయణ దేవాలయం నుండి భువనగిరి పురవీరుల పురవీధుల గుండా ఊరేగింపు చేసి భువనగిరి పెద్ద చెరువులో అఖండనవాభిషేకములు అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం వస్త్రాలంకరణ పుష్పాలంకరణ,అర్చన,అన్న ప్రసాదము పలు కార్యక్రమాలు నిర్వహించారు. సేవా కార్యక్రమంలో భాగంగా సేనాధిపతిగా ఉపేందర్ గురుస్వామి, ఎన్ విడి గురు స్వామి వ్యవహరించగా పూజా కార్యక్రమంలో మాజీ చైర్మన్లు మంచాల ప్రభాకర్, బెల్దే వెంకటేష్, పసుపు నూరి నాగభూషణం,దిడ్డి సత్యం గురుస్వామి, చీకటిమల్ల రాములు గురు స్వామి, పాలకుర్తి వేణుమాధవ్, కొడిత్యాల నాగరాజు,తన్నీరు శ్రీను స్వామి, అల్లే నరేష్ స్వామి, అయిత శ్రీనివాస్, చింత రవి,చందా మహేందర్ గుప్తా, చెన్న మహేష్ గాదె శ్రీనివాస్, మంచాల రిషికేష్, చామ రవీందర్ జిల్లా వెంకటరమణ, చామ నాగేందర్, పోల శ్రీనివాస, బచ్చు నరేందర్, పొద్దుటూరి నాగేందర్, మంచి కంటి రవికుమార్ పసూపు నూరి మనోహర్, సిద్ధ గొని సుధాకర్ గౌడ్, ఎంపల్లి బుచ్చి రెడ్డి, నరసింహ చారి, మార్తా వెంకటేశం మంచుకొండ వినోద్, రావుల శ్రీధర్, పోకల సోమన్న, సుగ్గుల చంద్రశేఖర్, ఇరుకుల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



# సీఎం కప్ 2024 పోటీలో వలిగొండ మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

*వలిగొండ డిసెంబర్ 21 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ 20204 పోటీలో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో శనివారం జరిగిన




జిల్లాస్థాయి ఖో ఖో పోటీలో వలిగొండ మోడల్ స్కూల్ విద్యార్థినిలు ద్వితీయ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రహి సున్నిసా బేగం విద్యార్థిలను అభినందించి మాట్లాడుతూ చదువుతోపాటు ఆటల్లో కూడా ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు సంపాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు జి.ఐలయ్య, గంజి. చండీ ప్రసాద్,ఎక్కడ దేవి. మల్లేశం, స్వామి రాజ్, రాంప్రసాద్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# సాధన ఉన్నత పాఠశాలలో గణిత దినోత్సవ వేడుకలు

## 2025 గణిత క్యాలెండర్ ని ఆవిష్కరించిన ప్రిన్సిపల్ సంగీత

*భువనగిరి రూరల్ డిసెంబర్ 21 ప్రభాతవార్త :*

పట్టణ కేంద్రంలోని సాధన ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన గణిత దినోత్సవ వేడుకలలో కరస్పాండెంట్ జిట్టా ధనాపరెడ్డి గణితమేళాను ప్రారంభించి మాట్లాడుతూ మానవ జీవితం ఉదయం లేచిన మొదలు రాత్రి పడుకునే వరకు ప్రతి పని గణితంతో ముడిపడి ఉందని, గణిత శాస్త్ర ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. గణితమేళాలో విద్యార్థులు తయారుచేసిన గణిత నమూనా ప్రాజెక్టులను ప్రదర్శించారు.ఇందులో భాగంగా విద్యార్థిని విద్యార్థులు ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ నెంబర్ అయిన 1729 ఆకారంలో అమరి అందరినీ అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ జిట్టా సంగీత గణిత క్యాలెండర్ 2025ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గణిత ఉపాధ్యాయులైన మలిపెద్ది వెంకట్రెడ్డి, పుట్ట రవి, అలకొండ స్వప్న , షాయినీలను శాలువాలతో సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి ఉపాధ్యాయులకు, విద్యార్థిని, విద్యార్థులకు పంచారు.




# ధ్యానం ద్వారా ఆరోగ్యం మెరుగు:

## ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వికాస్ భాటియా

*బీబీనగర్ డిసెంబర్ 21, ప్రభాతవార్త:*

ఆధ్యాత్మిక, భావోద్వేగా ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ధ్యానం ఎంతో ఉపయోగపడుతుందని ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్




వికాస్ భాటియా అన్నారు. ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా ఎయిమ్స్ లో శనివారం యోగ శిక్షకురాలు నీరజ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి ధ్యానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో ప్రతి ఒక్కరు ధ్యానం దినచర్యగా పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రీసెర్చ్ డిన్ డాక్టర్ సంగీత సంపత్, పరీక్షల డీన్ డాక్టర్ నితిన్ జాన్, యోగ కమిటీ నోడల్ అధికారి డాక్టర్ గోవింద్ రావు, అదనపు నోడల్ అధికారి డాక్టర్ వందన, యోగ కమిటీ సభ్యులు, సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు సన్మానం

*అడ్డగూడూరు, డిసెంబర్ 20 ప్రభాత వార్త:*

మండలంలోని బొడ్డుగూడెం, చిర్రగూడూరు ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహించి ఇటీవల బదిలీపై వెళ్లిన కోక వేణు, దర్శనాల స్వప్న, రామచంద్రయ్య ఎస్జిటి ఉపాధ్యాయులకు ఆయా పాఠశాల ఆవరణంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు గుడిసెల నాగరాజు, దాసరి నవీన్ అధ్యక్షతన శనివారం జరిగిన వీడ్కోలు సమావేశంలో ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు బదిలీ సహజమని బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు పాఠశాలకు ఎనలేని సేవలు చేశారని, పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల నమోదు విషయంలో బాధ్యతగా విధులు నిర్వహించి మంచి ఫలితాలు తీసుకొచ్చారని వారి సేవలను గ్రామస్తులు కొనియాడారు. అట్లాగే పాఠశాలకు నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులు రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చుక్క లోకేష్, పొన్నాల శేఖర్, పంచాయతీ కార్యదర్శి నరేష్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కొమ్ము దేవేంద్ర, మాజీ ఎస్ఎంసి చైర్మన్ పొట్టేపాక బాలరాజు, గ్రామస్తులు కురుమిళ్ళ నరసింహ, గుగ్గిళ్ళ కర్ణాకర్, రేఖల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# రామలింగేశ్వర స్వామి ఆలయంలో హోమం చేస్తున్న అయ్యప్ప స్వాములు:

*ఆత్మకూరు (ఎం ),డిసెంబర్ 21 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో అయ్యప్ప స్వాములు శివునికి అభిషేకం చేసి పూజలు నిర్వహించారు. శనివారం శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు ఘనంగా ఆలయ ఆవరణలో గణపతి హోమం , పూర్ణాహుతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాచ.రమేష్ గురు స్వామి, టి.కృష్ణ పాండు గురుస్వామి, కె.సత్యనారాయణ గురుస్వామి,దాచ.గణేష్ గురుస్వామి, గంధం.వెంకన్న గురుస్వామి, బొంత. అంజయ్య గురుస్వామి , సన్నిధానం స్వాములు కిరణ్,నవీన్, మచ్చగిరి,వినయ్ పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేయాలి

## జాతీయ కార్యవర్గ సభ్యులు పేరాల చంద్రశేఖర రావు

*భువనగిరి రూరల్ డిసెంబర్ 21 ప్రభాతవార్త :*

భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరామ్ ఆధ్వర్యంలో శనివారం పట్టణ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జాతీయ కార్యవర్గ సభ్యులు పేరాల చంద్రశేఖర రావు మాట్లాడుతూ వచ్చే స్థానిక ఎన్నికల దృష్ట్యా భారతీయ జనతా పార్టీని భూత్ స్థాయిలో బలోపేతం చేసి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరికి తెలియజేయాలని, ప్రతి కార్యకర్త క్రమ శిక్షణతో పని చేయాలని కోరారు.ఈ సమావేశంలో కిసాన్ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, వంగేటి విజయభాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు నార్ల నర్సింగరావు,పాదరాజు ఉమా శంకర్ రావు, డిఎల్ఎన్ గౌడ్, వైజయంతి, పట్నంకపిల్,ఇండ్ల సత్యవతి, పట్టణ ప్రధాన కార్యదర్శి రాళ్లబండి కృష్ణచారి, యాట వెంకట్, కిషంజి , ఎంగిలి లక్ష్మణ్, కనుకుంట్ల రమేష్, దాసరి స్వామి, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



# వ్యవస్థీకృత నేరాల కట్టడికి పకడ్బందీ చర్యలు..సరిహద్దు చెక్‌పోస్టుల్లో నిఘా పెంచాలి

## -పిడిఎస్ దందాను పూర్తిగా అరికట్టేందుకు చర్యలు
## -మల్టీజోన్-2 ఐజి వి.సత్యనారాయణ

మిర్యాలగూడ, డిసెంబర్ 21 ప్రభాతవార్త



వ్యవస్థీకృత నేరాల కట్టడికి వివిధ శాఖల సమన్వయంతో పకడ్బందీగా చర్యలు చేపట్టినట్లు మల్టీజోన్-2 ఐజి వి.సత్యనారాయణతెలిపారు. శనివారం మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన రికార్డులనుపరిశీలించి క్రైమ్‌రేట్, నేర పరిశోధన, ఫిర్యాదుదారులకు అందుతున్న సత్వర న్యాయం, బాధితులకు పోలీస్‌శాఖ అందిస్తున్న సహాయం తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా పోలీస్ అధికారి శరత్‌చంద్రపవార్, మిర్యాలగూడ డివిజనల్ పోలీస్‌అధికారి రాజశేఖర్‌రాజుతో కలిసి విలేకర్లతో మాట్లాడుతూ సమాజంలో నేర ప్రవృత్తి పెరుగుతుందని, దానిని అరికట్టేందుకు అధునికసాంకేతికతను వినియోగించుకోవడంతో పాటు పోలీసులపై నమ్మకం పెరిగేలా వ్యవహరిస్తూ వ్యవస్థీకృత నేరాల కట్టడిలో భాగంగా పిడిఎస్‌అక్రమ బియ్యం రవాణా దందాను అరికట్టేందుకు సరిహద్దు చెక్ పోస్టుల వద్ద పటిష్టమైన నిఘా పెంచాలన్నారు. పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాకు పాల్పడిన వారిపై 18 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మిర్యాలగూడ అర్థిక హాబ్‌గా ఉన్నందునపోలీసులు అక్రమ మాదకద్రవ్యాల వినియోగం, రవాణాపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యాన్నిఎక్కడైనా విక్రయించాలనే విధానాన్ని సరళీకృతం చేయడంతో ఇతర రాష్ట్రాల నుండి సరైన పన్నులు చెల్లించకుండా అక్రమ మార్గంలో బియ్యందందా కొనసాగుతుందని, దాని నివారణకు ఉమ్మడి మహ బూబ్‌నగర్, జిల్లా జిల్లాల్లో 24 చెక్‌పోస్టులు ఏర్పాటు చేసిన ట్లు తెలిపారు. మిర్యాలగూడసబ్ డివిజన్ పరిధిలో వాడపల్లి, నాగా ర్జునసాగర్ అంతర్ రాష్ట్ర చెక్‌పోస్టులతో దొంగతనాల రేటు పెరిగిందని, వాటిని



నియంత్రించేందుకు పోలీసులు అప్రమత్తంగాఉండాలన్నారు. పాత నేరస్తుల కదలికలపై నిఘా పెట్టడంతో పాటు సైబర్ నేరాలకు పాల్పడిన వారిని ఉపేక్షించవద్దన్నారు. దీంతో పాటు స్టేషన్ పరిధిలోనిమూడు గ్రామాలు ఫ్యాక్షన్ రాజకీయాలు ఉండడంతో పాటు ఒక నక్సలైట్ లొంగిపోవడంతో వారిపై సర్వేలైన్స్‌తో నిఘా పెడుతున్నట్లు తెలిపారు. పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాకు పాల్పడిన వారిపై ఇటీవల కోదాడ, సూర్యాపేటలో పిడి యాక్ట్ కేసులు నమోదు చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల ధాన్యం కొనుగోలు పై రూ.500 బోనస్ ఇస్తున్నందు ఇతర ప్రాంతాల నుండి ఎలాంటి రుసుములు చెల్లించకుండా చెక్ పోస్టుల కళ్లు కప్పి అక్రమంగా మిల్లర్లు కొందరుదళారులతో కలిసి ధాన్యాన్ని తరలిస్తున్నారన్నారు. వారిపై నిఘా పెట్టి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అందు కొరకు పౌరసరఫరాల, రెవిన్యూ,మార్కెటింగ్, వ్యవసాయశాఖల సమన్వయ సహకారంతో వాటిని నియంత్రించాలన్నారు. ఎస్‌హెచ్‌ఓ స్థాయిని సిఐ స్థాయికి పెంచాలని ప్రభుత్వానికిప్రతిపాదించామన్నారు. పెరుగుతున్న క్రైమ్ రేటును బట్టి పోలీస్‌స్టేషన్లను ఉన్నతీకరించనున్నట్లు తెలిపారు. గ్యాంబ్లింగ్, పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా,గంజాయి, ఇసుక అక్రమ రవాణా తదతర వ్యవస్థీకృత నేరాల నియంత్రణకు పూర్తిస్థాయిలో ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. అయన వెంట జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్, డిఎస్‌పి రాజశేఖర్‌రాజు, సిఐలు వీరబాబు, కరుణాకర్, ఎస్‌ఐలు పిల్లి లోకేష్, కృష్ణయ్య, శేఖర్, వెంకటేశ్వర్లు, హరికృష్ణ,బండి మోహన్‌బాబుయాదవ్‌లున్నారు.

## కనుల పండువగా పుష్పార్చన

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 21 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలోని టీచర్స్ కాలనీలో వేంచేసియున్న శ్రీజ్ఞాన సరస్వతి అమ్మవారి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో అంగరంగవైభవంగా జరుగుతున్నాయి. శనివారం దేవాలయంలో ఈ సందర్భంగా ప్రత్యేకంగా పుష్పయాగం నిర్వహించారు. మొదట ప్రాతఃకాలంలో శ్రీకృష్ణ, గోదా, రామానుజ అష్టోత్తరాలు అర్చకులు వేదోక్తంగా పూర్తి చేశారు. అనంతరం మహిళలు తిరుప్పావై పాశురాలను వీనుల విందుగా భక్తి శ్రద్ధలతో గానం చేశారు. సాయంత్రం పల్లకీ సేవలో భాగంగా పూలు, పండ్లతో అమ్మవారిని దేవాలయం చుట్టూ ముమ్మారు ప్రదక్షణ గావించారు. కార్యక్రమంలో ముడుంబై దామోదరాచార్యులు మాట్లా డుతూ తిరుప్పావై పాశురం ప్రవచించడంతోపాటు ప్రకృతిబద్ధమైన జీవి, క్రిమి, కీటక, పక్షి, పశు జన్మలు కాకుండా భగవాన్ అనుగ్రహంచే మానవుడిగా అవతరించా డన్నారు. మహిళలు 9 రకాల పూలతో, 11 అష్టోత్తర నామాలతో పూలు, పండ్లతో ప్రత్యేక పూజలు చేయడంతోపాటు గోవింద నామాలు పఠించారు. ఈ కార్యక్ర మంలో దేవాలయ చైర్మన్ పొట్టుముత్తు సోమలక్ష్మి, అర్చకులు పురుషోత్తమశర్మ, మహిళ భక్తులు వంకాయల సంధ్య, వరగాని శైలజ, వరగాని మంజుల, వాసా దాక్షాయణి, పెండ్యాల ఉమ తదితరులు పాల్గొన్నారు.

## ఎండిఆర్ పాఠశాలలో మేథ్స్ డే ఉత్సవాలు

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 21 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలోఎండిఆర్ పాఠశాలలో శ్రీనివాస రావ మానుజన్‌జయంతినిపు రస్కరించుకొని శనివారం మేథ్స్ డేకార్యక్రమం నిర్వహించారు. ఈ సం దర్భంగాప్రిన్సిపల్ ఎన్. భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ 20 శతాబ్దం ప్రపంచ ప్రసిద్దిగాంచిన గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ అన్నారు. ఒక భారతీయుడిగా గణి తశాస్త్ర అభివృద్ధికి చేసిన కృషి గొప్పదన్నారు. విద్యార్థులు రామానుజన్ ఆదర్శంగా తీసుకొని విద్యలో రాణించాలన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు రకరకాల ప్రాజెక్ట్‌లను సొంతంగా ఎవరి సహకారం లేకుండా రూపొందించడం జరిగిఒది. ఈ కార్యక్రమంలో మంచి ప్రాజెక్ట్‌లు రూపొందించిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో నర్సిరెడ్డి, వి.భగత్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాలికల ఉన్నత పాఠశాలలో ఆహారోత్సవం

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 21 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో పేరెంట్స్ డే తోపాటు ఆహారోత్సవాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా 50 మంది తల్లి దండ్రులు ఈ సందర్భంగా ప్రత్యేకంగా 50 రకాల పోషక విలువలున్న వంటకాలను ప్రత్యేకంగా తయారుచేసి పాఠశాలకు తెచ్చి ప్రదర్శించి విద్యార్థులకు ఆహార పదార్థాలు, పోషక విలువల వంటి వాటిపై పాఠశాల టీచర్లతో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అలాగే పాఠశాలలో అనంతరం మెడిటేషన్ డే నిర్వహించి విద్యార్థులకు ఆసనాలను ఎలా వేయాలో ఆసనాలు వేయడం వలన, యోగా చేయడం వల్ల ఆరోగ్యంగా ఎలా ఉండవచ్చో ఆర్ట్ ఆఫ్ లివింగ్ రవిశంకర్ గురూజీ శిష్యులు సోమిరెడ్డి జయప్రతాప్‌రెడ్డి గురూజీ, బ్రహ్మ సమాజం సభ్యురాలు కుమారి నిర్మలలు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం జయప్రద, వ్యాయామ ఉపాధ్యాయులు జనార్ధన్‌రెడ్డి, ఉపాధ్యాయినిలు షబానా, శైలజ, విద్యార్థులు, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## పేద ఖైదీలకు ఉచిత న్యాయ సహాయం అందిస్తాం

### - జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి శ్రీవాణి

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 21 ప్రభాతవార్త



క్షణికావేశంతో వివిధ రకాల నేరాలకు కారణమై జైలు శిక్ష అనుభవిస్తున్న పేద ఖైదీలకు ఉచిత న్యాయ సహాయం, న్యాయవాదిని అందించి సహాయం చేస్తామని జి ల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి శ్రీవాణి అన్నారు. శనివారం హుజూర్‌నగర్ సబ్ జైలును తనిఖీ చేసి ఖైదీలతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రకరకాల సమస్యల వల్ల ఘర్షణలు పడి కుటుంబాలకు దూరమై జైలు శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు సమాజంలో చిన్న చూపు చూడటం జరుగుతుందని దాని వల్ల వారు మానసికంగా ఎంతో నలిగి పోతారని అన్నారు. చేసిన తప్పులను ప్రాయశ్చిత్తం ద్వారా తెలుసుకొని మరోసారి అలాంటి వివాదాలకు, ఘర్షణలకు కారణం కా కుండా జాగ్రత్త పడాలని అన్నారు. ఖైదీలకు ఉన్న సమస్యలను తనకు తెలియజేస్తే తమ పరిధిలో చేసే సహాయం ఖచ్చితంగా చేస్తామన్నారు. అనంతరం సబ్‌జైల్‌లో పచ్చదనం, పరిశుభ్రతను పరిశీలించారు. ఈ కార్య క్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, మంత్రిప్రగడ సుందర రాఘవరావు, రామినేని వెంకటేష్, ఉచి త న్యాయ సహాయం అందించే న్యాయవాదులు సత్యనారాయణపిళ్లే, వెంకటరత్నం, బట్టిపల్లి ప్రవీణ్‌కుమార్, సబ్ జైల్ సూపరిండెంట్ మంగ్తానాయక్, సిబ్బంది సీ తా రామచంద్రరావు, ప్రవీణ్, రామకృష్ణ, సైదిరెడ్డి, మౌలాబి, శారద, న్యాయసేవ అధికార సంస్థ సిబ్బంది కవిత, సుశీల, జానయ్య, పారాలీగల్ వాలంటీర్లు, ఖాసిం, అమల తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో ధనుర్మాస ఉత్సవాలు

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 21 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని పురాతనమైన శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామి దేవాలయంలో ధనుర్మాసం సందర్భంగా పూజా కార్యక్రమాలు శనివారం అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఈ పురాతన దేవాలయంలో 12 మంది వైష్ణవ అళ్వారులు కొలువై ఉండటం అందులో రామానుజ విగ్రహంకు ఎంతో ప్రాశస్త్యం ఉంది. ఒకే పీఠం మీద రుక్మిణీ సత్యభామ సమేతంగా వేణుగోపాలస్వామి మూల మూర్తిగా ఈ దేవాలయంలో ఉండటం విశేషం. భక్తులు బోయలుగా మారి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. సీతా లక్ష్మణ సమేత రామలక్ష్మణస్వామి, గోదాదేవిలను మండపంలో భద్రపీఠంపై వేంచేసి పూజలు జరిపారు. మహిళలు హారతులతో దేవా లయం చుట్టూ ప్రత్యేక ప్రదర్శనలు చేయడంతోపాటు గోత్రనామాలు, విష్ణు సహస్రం, గోదా రామానుజ అష్టోత్రం, తిరుప్పావైని శ్రావ్యంగా గానం చేశారు. దేవాలయాన్ని రంగు రంగుల విద్యుత్ దీపాలతో, మామిడి తోరణాలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఈవో గుజ్జుల కొండారెడ్డి, కీతా మల్లికార్జున్ విజయలక్ష్మి దంపతులు, కోటా సూర్యప్రకాశరావు, పొనుగుపాటి అశోక్, గుండారమేష్, వంకాయల పద్మావతి, అర్చకులు మురళీకృష్ణమాచార్యులు పాల్గొన్నారు.

